శ్రీ ర స్తు

తె ను గు వ్యా క ర ణ ము

శ్రీ రావిపాటి గురుమూ ర్తిశా స్త్రిగారిచే

వి ర చి త ము

చె న్న పు రి:

వావిళ్ల రామస్వామిశా స్త్రులు అండ్ సన్స్వారిచే

ప్ర క టి త ము

All R ghts Reserved.] [Rs. 1-8-0.

పద్య కావ్యములు

	ప్రతి 1-కి రూ.	అ.
అధ్యాత్మరామాయణము, పద్యకావ్యము	2	0
ఆంధ్రభారతము పద్యకావ్యము —		
ఆది సభాపర్వములు	4	0
అరణ్యపర్వము	4	0
విరాటోద్యోగ పర్వములు	4	0
భీష్మద్రోణపర్వములు	4	0
కర్ణశల్యస్వాప్తిక స్త్రీపర్వములు	4	0
శాంతిపర్వము	4	0
అనుశాసనిక, అశ్వమేధ ఆశ్రమవాస మూసల మహాప్రస్థానిక స్వర్గారోహణపర్వములు	4	8
ఆదిపంచకము, ఒక టేసంపుటము	11	0
యుద్ధపంచకము, స్త్రీపర్వము	7	8
శాంతిసప్తకము	7	8
ఆదిపర్వము పద్యకావ్యము, పెద్దచ్చు	1	8
ఆంధ్రశ్రీమద్రామాయణము — శ్రీజనమంచి శేషాద్రిశర్మ గారిది, 6 సంపుటములు	15	0
ఆంధ్రభాగవతము, పద్యకావ్యము, 2 సంపుటములు	15	0
ఉత్తరరామాయణము, నేక్కనిహారు	6	0
కాశీఖండము	3	8
కుమారసంభవము-నన్నెచోడ	5	0
ఆంధ్రభారతవిమర్శనము-నృసింహాది సూర్యనారాయణశాస్త్రి	0	12
చాటుపద్యమణిమంజరి, ప్రథమభాగము	1	12
ఉత్తరహరివంశము, నాచనసోమన	3	0
చిత్రభారతము-చరిగొండ ధర్మన	1	8
అనిరుద్ధచరిత్రము	1	0
అంబరీషోపాఖ్యానము, సటీక	0	6
అన్యాపదేశాలాపలము, లఘుటీకతో	0	12

శ్రీ ర స్తు

తె నుఁ గు వ్యా క ర ణ ము

శ్రీ రావిపాటి గురుమూ ర్తిశా స్త్రిగారిచే

వి ర చి త ము

చె న్న పు రి:

వావిళ్ళ రామస్వామిశా స్త్రులు అండ్ సన్స్ వారిచేఁ

ప్ర కా శి త ము

1951

All Rights Reserved.

C 7281

Printed by

V. VENKATESWARA SASTRULU

of V RAMASWAMY SASTRULU & SONS

AT THE VAVILLA' PRESS

Madras —1951



పీఠిక

పందొమ్మిదవశతాబ్దిలో ఇంగ్లీషువారిప్రభుత్వము తెనుఁగు దేశమున నెలకొన్న కుంపిణీవారిదినములలో వచనయుగ ప్రారంభకుఁడై మహాప్రసిద్ధివడసిన పండితుఁడు శ్రీ రావిపాటి గురుమూర్తిశాస్త్రి (770-1836) ఇతఁడు చెన్నపురి ఫోర్టుసెంటు జార్జికళాశాలయందు తొలుత క్రీ శ 1816-వ సంవత్సరమున నియమితుఁడయ్యెను ఆవెనుక క్రీ శ 1820-సం లో కళా శాలా ప్రధానోపాధ్యాయులును ప్రఖ్యాతపండితులు నగు శ్రీ వేదము పట్టాభిరామశాస్త్రిగారు దివంగతు లగుటచే వారిస్థాన మున నియమితుఁడై క్రీ శ 1836 వఱకు పదునాఱుసంవత్స రము లాస్థానమును మహాసమర్థతతో నిర్వహించెను కేవలము తెలుఁగుపండితుఁడు కళాశాలాప్రధానోపాధ్యాయత్వము వహించుట కిదియే మొదటి సారియు కడసారియు నని చెప్ప నొప్పును

శ్రీగురుమూర్తిశాస్త్రి ఆర్వేలనియోగిబ్రాహ్మణుఁడు కళా శాలలో ప్రవేశించునాటి కీతనికి శాస్త్రియుపనామమే లేదు. అది క్రీ శ 1819 లో ముద్రితమైన వీరి విక్రమార్కుని కథలు' అనుగ్రంథముఖపత్రమునుండి తెలియుచున్నది.

'చెన్నపట్టణపాఠశాలయుంచినది మొదలుకొని పాఠశా లలోఁ జదువవలయు వినవలయు ననియెడు నవేశఁ బుట్టించు నట్టి ద్వాత్రింశత్సాలభంజిక యనువేరు గల కథలపుస్తకము

ఉత్తరదేశస్థుఁడై చెన్నపట్టణపాఠశాలలోఁ దెలుఁగుభాషకు రెండవయుపాధ్యాయుండైన యా ర్వేలనియోగి యగు రావి పాటి గురుమూర్తిచేతఁ దెలుఁగుభాషయందు వచనరూపముగాఁ జేయఁబడి 18 9-వ సంవత్సరానికి సరియైన బహుధాన్య నామసంవత్సరములో చెన్నపట్టణపాఠశాలయం దచ్చువేయించఁ బడ్డది

THE TALES OF VIKRAMARKA

By Raveepatee Gooroomoortee

Deputy Teloogu Master

IN THE

College of Fort St George

MADRAS

Pr nted at the Col ege Press

BY M SESHACHALLAM

1819

ఇట్లే పరవస్తు చిన్నయసూరికిని తొలుత చిన్నయ్య యనియే వ్యవహారము కళాశాలలో పండితులు శాస్త్రిగాని (అనఁగా పుట్టుపేరుతోనున్న శాస్త్రులు తప్ప) లేక సూరిగాని యప్పటిపద్ధతు లనుసరించి ధరించవలసినయావశ్యక మగుటచే బ్రాహ్మణుఁడు గానఁ గురుమూర్తి శాస్త్రి నామమును ధరిం చెను కావున నీతఁడు పెట్టుశాస్త్రి గాని పుట్టుశాస్త్రి గాఁడు

శ్రీగురుమూర్తిశాస్త్రిగారు రచించిన గ్రంథములు మూఁడు: 1 విక్రమార్కునికథలు 2 పంచతంత్రకథలు 3. తెలుఁగు వ్యాకరణము

విక్రమార్కనికథలు

మొట్టమొదట తెనుఁగువారిచే రచితమై ముద్రితమైన పుస్తకములలో విక్రమార్కనికథలు తొలుత వేరొక్కనఁదగినది దీనికే ద్వాత్రింశత్పుత్తలభంజిక లని నామాంతరము ఇది 18 9 1828 1850 1858 లోగా నాలుగుసార్లు ముద్రితమైన దన్నచో నీగ్రంథవ్యాప్తి యాకాలమున నెంత గలదో తెలియఁ గలదు గురుమూర్తిశాస్త్రిగారివచనశైలి సులభగ్రాహ్యమై యుండును రచన నీతివిలసితమై విద్యార్థిలోకమున కాదర్శప్రాయముగ నుండుటచేత నిదియే తెనుఁగు నేర్చుకొనవలసిన యాంగ్లేయులకెల్ల పఠనీయముగ నుండెడిది దీనిప్రతులు 450[1] ఆదినములలో నింగ్లండునకు నచ్చటి యుద్యోగులనిమిత్తము పంపఁబడినవి ఇది నూఱేండ్లతరువాతనుగూడ క్రిందితరగతి విద్యార్థులకు పఠనీయగ్రంథముగనుండెడిది

పంచతంత్రము

ఇది క్రీ శ॥ 1834-న రచితమై యాసంవత్సరముననే ప్రకటితమైనది ఇది సంస్కృతమున విష్ణుశర్మకృతపంచతంత్రమునకు వచనానువాదము ఇదియును క్రీ శ 1834 1842 1848 1864 1869-సం లలో నైదుపర్యాయములు ముద్రితమైనది ఈగ్రంథములను తిరిగి వావిళ్లవారు ప్రకటించియున్నారు వైరెంటిని పురవస్తు చిన్నయసూరి పండితపదవి నలంకరించిన ప్రారంభదశలో పారములు చెప్పియున్నాఁడు [2]

---

1 చూడుఁడు.— త్రిలిఙ్గరజతోత్సవసంపుటము

2 Report of the High School of the Madras University —1840-1857

వ్యాకరణము

శ్రీగురుమూర్తిశాస్త్రిగారి గ్రంథములలో నెల్ల గణనీయమైనది వారితెనుఁగువ్యాకరణము ఇది చిన్నయసూరిబాల వ్యాకరణముకన్న ముందు పుట్టినది తెనుఁగుభాషకు నిఘంటువు రచించి ప్రసిద్ధివడసిన A D Campbe దొరవారికిది కృతి యొసఁగఁబడినది ఆవ్యాకరణము ముఖపత్రమును అందలి రచనారీతిని నిందు చూపుచున్నాను

[ప్రథమముద్రణ పీఠిక]

తెలుఁగుభాషఁ జదువుకొనువిద్యార్థులకు లక్షణయుక్తమైన జ్ఞానము శీఘ్రముగాఁ గలుగుటకు నుపయుక్తమైన యీ తెలుఁగువ్యాకరణము-తెలుఁగుభాషఁ జదువుకొనుదొరలకు నుపయుక్తముగా నింగిలీషుభాషయందు తెలుఁగువ్యాకరణంబును తెలుఁగుడిక్షనేరియుం జేసి తెలుగుభాషయందుఁ బూర్ణప్రజ్ఞఁగలిగి సకల దేశములయందును బ్రసిద్ధికెక్కియున్న—మహారాజ రాజశ్రీ యే - డి - కేమిల్ దొరగారిపేర నంకితముగా వారియుత్తరువుమీఁద చెన్నపట్టణ పారశాలలో నాంధ్రభాషకు మొదటియుపాధ్యాయుఁడైన రావిపాటి గురుమూర్తిశాస్త్రిచేత-నన్నయభట్టీయంబును-బాలసరస్వతీయంబును- అహోబలపండితీయంబును-పట్టాభిరామీయంబును - అప్పకవీయంబును వీరభూపాలీయంబును మొదలైన యాంధ్రవ్యాకరణములను జూచి-బాలురకు సులభముగాఁ దెలియునట్లు వచనరూపముగాఁ జేయఁబడ్డది

౧౮3౬ సంవత్సరమునకుసరియైన దుర్ముఖినామ సంవత్సరములో చెన్నపట్టణములో చర్చిమిస్సయాఁ ప్రెస్సులో అచ్చువేయించఁబడ్డది

శాలివాహన శకగత సంవత్సరములు ౧౭౫౮

(1836)

వి శే ష ణ ప్ర క ర ణ ము

228 గ్రామ్యభాషయందు-ఁడు వర్ణాంతశబ్దమునకు-నువర్ణము రాక-ఁడువర్ణము పోయి-న్ని-అనువర్ణకమువచ్చును నేను ఘనుఁన్ని-నేనుచెలికాఁన్ని. అది అనేశబ్దముకొననుగలదానికి-నువర్ణము రాక-అది అనుదానికి దాన్ని-అనునది వచ్చును నేను గొల్లదాన్ని-నేను చిన్నదాన్ని ఇత్యాది (ప్ర ము. పుట. 80. చూ. పు 87) *

(ప్ర ము 137 పు చూ పు 149) పోవుధాతువు

భూ త కా ల ము

ఏకవచనము.	ఉ	పోతిని	పోయితిని	పోయినాను
	మ	పోతివి	పోయితివి	పోయినావు
ప్ర.	పు	పోయెను	పోయినాఁడు	పోయెఁ†
	స్త్రీ నపుం	పోయెను	పోయినది	పోయింది†

ఉభయకర్తృక ప్రార్థనార్థకములలో
ఉత్తమపురుషము-పోదాము
ఇట్లే మఱొకము

---

*(1)అమ్మా నేను చిన్నదాన్ని-ఆల్లు డొస్తే ఆంఁబోక-(2) వాణ్ణిన్ని-రామస్తవరాఁడు † ప్రొద్దపోయింది జుఁడని బుజ్జగించి - తిమ్మకవి పారము.

బ్రౌనుదొరవారికి వీరియం దెట్టిగౌరవభావము గలదో హార్ లెనుఁగుభాషాసారస్వతోపన్యాసములందు వ్రాసిన యీ క్రింది వాక్యములనుబట్టి తెలిసికొనవచ్చును

Let t not be mag ned that I am pecu ar n my v ew o these capr ces That d st ngu shed scho ar the ate Head Te ugu Exam ner of the Co ege Gurumurthy Sas ry who d ed about three years ago fu y concurred n the op n ons g ven n the present Essay I mep on h s name because h s ta ents earn ng and good sense a ways ent tled h s judgment and respect.

కీ ర్తిశేషులగు ఛార్లెసు ఫిలిప్పు బ్రౌనుదొరవారికి గురు మూ ర్తిశాస్త్రులవారు గురుపద మని చెప్పనొప్పను వారి కేశబ్ద ములయర్థమునుగూర్చి సందేహముగలిగినను గురుమూ ర్తి శాస్త్రులవారికి వ్రాయుచుండెడివారు క్రీ శ 1827 నవంబరు తే 22 దిని గురుమూ ర్తిశాస్త్రులుగారు బ్రౌనుదొరవారికివ్రాసిన లేఖ నిందు పొందుపఱుచుచున్నాను

మహారాజరాజశ్రీ ఛా ఫి బ్రౌనుదొరవారిసముఖా నకు.—ఆశ్రితుఁడు రావిపాటి గురుమూ ర్తిశాస్త్రి అనేకము లైన సలాములుచేసి వ్రాసుకొన్నవిజ్ఞాపనపత్రిక —

తమరు అలవోక-డాబొలు అనేశబ్దములకు అర్థము వ్రాసి పంపించు మని వ్రాయించినారు అలవోకశబ్దమునకు స్వేచ్ఛ-అనిచ్ఛ-అప్రయత్నము-అశ్రమము-కారణము-అని నానా అర్థ ములు వున్నవి ఆయాస్థలములకు తగినట్లుగా చెప్పుకోవలసినది.

డాబొలు అనేది డాబా అనేదానికి బహువచనాంతము డాబా అనగా వెండితోగాని బంగారుతోగాని చేసిన మొల

త్రాడుయొక్క బిళ్ల ఉత్తరదేశములో బంగారుతోగాని వెండి తోగాని చేసిన మొలత్రాడు నాలుగైదువరుసలుగా చుట్టి అతికించి బిళ్లలువేసి మొలను ధరించడము కద్దు ఆటువంటిత్రాడు డాబా మొలత్రాడు అని చెప్పబడుచున్నది

కాలేజీవారుకోరిన 500 రూపాయిల పుస్తకములవైనం నాకు యెంతమాత్రమున్నూ తెలియదు చిత్తగించవలెను ఇదిగాక తమరు హంసవింశతిలోని కొన్నిపద్యాలకు శబ్దార్థమున్నూ తాత్పర్యమున్నూ వ్రాసిపంపించు మని వ్రాయించినారు తోచిన మట్టుకు వ్రాసియిందులో బిడాయించి సముఖానకు పంపించి నాను చిత్తగించవలెను నేను నడుచుకోగలందులకు ఆజ్ఞాపత్రిక దయచేయించవలెను ఇదె అనేకములైన విజ్ఞాపనములు

చెన్నపట్నం
౧౮౩౭ నవంబరు ౩౦ తేది

రా గురుమూర్తిశాస్త్రి

పైవారివ్యాకరణమును నేడు భాషోద్ధారక శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులవారు ముద్రించుట నెంతయు ప్రశంసనీయము వీరి యీయుద్యమము భాషాతత్త్వ ప్రదర్శన పూర్వకముగా ప్రపంచములో నితరభాషలవలెనే తెలుఁగు కూడ నానాటికి మాఱుచువచ్చినందున ఆయాకాలముల కనువుగా వ్యాకరణరచనయు జరుగుచుండె నని లోకమునకు ప్రకటించుటకును ప్రాచీనకవుల కావ్యములనెల్ల సమగ్రముగ పరిశీలింపకపోవుటచే వ్యాకరణకర్తలు కొందఱు లక్షణవిరుద్ధములని నిందించినరూపములు మఱికొందఱుమతమున గ్రాహ్యములై

Page 60 Essay on Te ugu L era ure by C P Brown Madras, ournа o L era ure and Sc ence Ju y 1839

యుండె నని తెల్పుటకును వ్యాకరణములచరిత్ర మొకటి భాషా కావశ్యము గావున నందులకు తోడ్పాటుగా నుండుటకును నుద్దేశింపఁబడినది వీతత్కార్యసాధననిమిత్తము బాలవ్యాకరణమునకు పూర్వము వెలువడిన ప్రశ్నోత్తరాంధ్రవ్యాకరణము లఘువ్యాకరణము ననువానిని కొలదికాలముక్రిందటనే ప్రచురించిరి బాలవ్యాకరణముచే సాధింపరానిప్రయోగవిశేషములు కొన్నియు ప్రకృతి వికృతు లేర్పడురీతియు నీగ్రంథమున సాధింపఁబడియున్నవి నేఁ డీ గురుమూర్తిగారివ్యాకరణము ఇనాలోకయోగము గాంచు భాగ్యము బొందినది కేతన ఆంధ్రభాషాభూషణ మాదిగ నేఁటివఱకు రచనమందినవ్యాకరణగ్రంథములను వందలకొలఁదిగా మనకు లభ్రించినకావ్యజాలములోని ప్రయోగములును సుష్టుగా పరిశీలించి ఆయాశబ్దము లెట్లు మార్పుచెందినవో భాషాస్వరధర్మప్రదర్శనపూర్వకముగా నిరూపించు సమగ్రవ్యాకరణమొకటి యాధునికరచయితలకు మార్గదర్శిగా వెలువడఁజేయవలయు ననునది శ్రీశాస్త్రులవారి పరమాశయము వారి యాసంకల్పమును భగవంతుఁడు సఫలీకరించునుగాక అని మాప్రార్థన

ఈగ్రంథముద్రణమునకు తోడ్పడినవారిలో ముఖ్యులు శ్రీనిధుదవోలు శివసుందరేశ్వరరావుగారు వా రీప్రాచీనగ్రంథమునకు ప్రతివ్రాసియిచ్చుటలో మిగుల సుపకరించినందులకై వారికి వందనములు

చెన్నపురి
22-11-31

ఇట్లు విద్వద్విధేయుఁడు
వేదము లక్ష్మీనారాయణశాస్త్రి.

శ్రీరస్తు

తెనుఁగు వ్యాకరణము

అక్షరలక్షణప్రకరణము

1 తెలుఁగుభాషకు వర్ణములు వీఁబదియాఱు అ-ఆ-ఇ-ఈ-ఉ-ఊ-ఋ-ౠ-ఌ-ౡ-ఎ-ఏ-ఐ-ఒ-ఓ-ఔ-ం-ఁ-ః కఖ గఘఙ-చఛజఝఞ-టఠడఢణ-తథదధన-పఫబభమ-యరలవళఱ అని

2 కకారషకారములుగూడి క్షకార మైనది గనుక-ఇది వర్ణాంతరముగా నెంచఁ దగ దని కొందఱియభిప్రాయము-ఆపక్షమునందు వర్ణములు 55 అని కొందఱు చెప్పుచున్నారు. ల్ఁ వర్ణదీర్ఘము—అనగా ల్లూ కారము మంత్రశాస్త్రమునందుఁ గద్దు—ఆ ల్లూ కారమును చేర్చుకొన్నపక్షమునందు వర్ణములు వీఁబదియేఁడు అవుచున్నవి

3 అకారము మొదలుకొని 15 అచ్చులు—కకారము మొదలుకొని 38 హల్లులు—అచ్చులకు హల్లులకు నడుమ నుండెడువర్ణములు అనఁగా పూర్ణానుస్వారార్ధానుస్వారవిసర్గలు మూఁడును హల్లు లనియు అచ్చు లనియుం జెప్పవచ్చును

---

*ల్ఁ-ఈ పక్షమున ఋ-ౠ-ఇట్లాకూడా వ్రాయవచ్చును

4 ఎఱఁగఁజేఱు యీఆఱును అచ్చుతెలుఁగుభాషయందే వచ్చునట్టివర్ణంబులు — కడమ యేఁబదివర్ణములు సంస్కృత భాషలోనుంచి గాని-మఱియేభాషలోనుంచి గాని వచ్చిన శబ్దములకు సాధారణముగా నుండునవి — అందులో 13 అచ్చులు 35 హల్లులు సున్న-విసర్గలు యీ రెండును అచ్చులనియు హల్లు లనియుం జెప్పఁబడును

ఁ-ఁబు-ఁభూ-ఁల్-ఁం-ఁఖ-ఁఘ-ఁజ-ఁఛ-ఁఝ-ఁఞ-ఁర-ఁఢ-ఁథ-ఁధ-ఁఫ-ఁభ-ఁశ ఁష-ఁఱు-ఁఈ 19 సంస్కృతభాషాసంబంధమైనవి—తత్సమశబ్దముల యందును అన్యదేశ్యశబ్దములయందును కలిగియుండును అచ్చు తెలుఁగుభాషయందు లేవు ఇతరము లైన ముప్పదియేడు వర్ణములు అచ్చుతెలుఁగుభాషయం దుండు నవి అవి యేవంటే—అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఐ ఒ ఓ ఔ ం ఁ—క గ చ జ ట డ ణ త ద న ప బ మ య ర ఱ ల వ శ ష హ ళ - అందులో అచ్చులు 12 హల్లులు 23 నిండుసున్న అరసున్న యీ రెండును అచ్చు లనియు హల్లు లనియుం జెప్పవచ్చును.

6 -నన్నయభట్టుమతమునందు రేఫఱకారములవిక్యము వల్ల వర్ణములు 36 అప్పకవి రేఫఱకారములకు భేదమునుఁ జెప్పి వేరే సూత్రమును జేసినాఁడు చేసి-చేసెఁ ఇవి మొదలుగాగలచోట్ల తాలవ్యమై అచ్చుపరమవునప్పుడు సకార మునకు శవర్ణము వచ్చు ననికౌముదీకారుఁడు చెప్పినాఁడు.

కాఁబట్టి కౌముదీకారునిమతప్రకారము శవర్ణమును చేర్చుకొన్నట్టయితే అచ్చు తెలుఁగుభాషలోనుండువర్ణములు 33

7 అ-ఇ-ఉ-ఋ-ఌ-ఎ-ఒ-యీయేడును హ్రస్వాములు. ఆ-ఈ-ఊ-ౠ-ౡ-ఏ-ఐ-ఓ-ఔ-యీనాలొమ్మిదియు దీర్ఘములు.

8 అచ్చులకు స్వరము లనియు ప్రాణము లనియు—హల్లులకు వ్యంజనము లనియు ప్రాణు లనియు పేళ్లు గలవు. ఋకారఋూకార ఌ కారలు క్లీబము లనఁబడును ఎ ఏ ఒ ఓ ఈనాలుగు వక్రము లనఁబడును ఐ-ఔ ఇవిరెండును వక్రతమము లనఁబడును అనుస్వారము బిందు వనఁబడును—

9 ఇ-ఈ-ఎ-ఏ ఇవినాలుగు తాలవ్యములు—కొందఱి మతమునందు ఐకారముగూడా తాలవ్యమే తాలవ్యమైన అచ్చు పరమవునపుడు చకారజకారములు తాలవ్యములుగా నుచ్చరింపఁబడును ఇతరము లైన అచ్చులు పరమగునపుడు దంత్యములుగా నుచ్చరింపఁబడును ఉదాహరణ—చిగురు-చీరె-చెంగు-చేవ-చై-జిగి-జీతము-జెండా-జేజే ఇవి తాలవ్యములు చక్కెర-చాన-చుట్టము-చూపు-చొప్ప-చోటు-చౌకము-జత-జాబిల్లి-జున్ను-జూదము-జొంపము-జోకొట్టు ఇవి దంత్యములు ఈప్రకారముగా తాలవ్యదంత్యము లైనచజలకు నుదాహరణలు చూచుకోఁ దగినవి—సంస్కృతభాషలోనుంచి వచ్చినశబ్దములయం దుండెడు చకారజకారములు ఏఅచ్చుతోఁ గూడినా తాలవ్యములుగానే యుండును

10 కఁచటతప—ఇవి పరుషము లని పేరు గలవి. గజడదబ—ఇవి సరళము లని పేరు గలవి ఇతరము లైన హల్లులు అనఁగా ఖ ఘు జ ఛ ఝు ఞ ర ఢ ణ థ ధ న ఫ భ మ య ర ఱ ల వ శ ష స హ ళ క్ష - ఈయిరువదియాఱువర్ణములు స్థిరము లని పేరు గలవి నకారమునకు ద్రుత మనియుం బేరు గలదు

11 అచ్చులు హల్లులతోఁ జేరునప్పుడు వేఱేరూపములను పొందును ఆరూపములకు వేళ్లున్న గలవు అవి యేలా గంటే

అచ్చులరూపములు

స్వతంత్రముగా వ్రాయునప్పుడు	హల్లులతోఁచేర్చి వ్రాయునప్పుడు	వీటివేళ్లు
అ	◌	తలకట్టు.
ఆ	◌ా	దీర్ఘము.
ఇ	◌ి	గుడి
ఈ	◌ీ	గుడిదీర్ఘము.
ఉ	◌ు	కొమ్ము
ఊ	◌ూ	కొమ్ముదీర్ఘము.
ఋ	◌ృ	వట్రువసుడి.
ౠ	◌ౄ	వట్రువసుడిదీర్ఘము.

ఱ		ఱ్‌త్వము.
ఎ		ఎత్వము
ఏ		ఏత్వము
ఐ		ఐత్వము
ఒ		ఒత్వము
ఓ		ఓత్వము
ఔ		ఔత్వము
15	15	

12 హల్లులు హల్లులక్రింద వ్రాయఁబడునప్పుడు కొన్నిటికి వేరేరూపములు గలవు—అవి యే వంటే

హల్లులు	క్రింద వ్రాసే హల్లులు	వీటిపేళ్లు
క		కావత్తు—
త		తావత్తు-తాముడి.
న		నావత్తు-నాముడి
మ		మావత్తు-మాముడి.
య		కియావడి-కియ్య.
ర		క్రారావడి-క్రార.
ల		లావత్తు-లాముడి.
వ		వావత్తు
8	8	

13 నకారము పొల్లుగా వ్రాయునప్పుడు వేరే రూపమునుం బొందును ౯-దీనికి నకారపొల్లు అని పేరు

14 రేఫకు క్రారావడి అనేరూపము గాక వలపలగిలక అనేరూపము గద్దు ౯-ఇది తనకు పూర్వమునం దున్న వర్ణము కంటె పూర్వముగా నుచ్చరింపఁబడును శకర (శర్కర) - ఇక్కడ వలపలగిలక రూపముగా నున్న రేఫ తనకు పూర్వ ముసం దున్న కకారముకంటె పూర్వముగా నుచ్చరింపఁబడ్డది

15 పైన వ్రాసిన యెనిమిదిహల్లులు తప్ప కడమహల్లులు హల్లులకింద వ్రాయఁబడునప్పుడు తలకట్టు లేకుండా వ్రాయఁ బడును సమస్త మైనహల్లులున్ను అచ్చులతో చేరనప్పుడు పొల్లు లని చెప్పఁబడును అవి యీక్రింద వ్రాసినరీతిగా నుండును.—

క్-ఖ్-గ్-ఘ్-జ్-చ్-చ్-ఛ్-జ్-జ్-ఝ్-ఞ్-ట్-ర్-డ్-ఢ్ ణ్-త్-థ్-ద్-ధ్-న్-ప్-ఫ్-బ్-భ్-మ్-య్-ర్-ల్-వ్-శ్-ష్-స్ హ్-ళ్-ఱ్.—మొదట కకారము మొదలైనహల్లులకు తలకట్టు పెట్టడము సుళోచ్చారణకొరకేగాని వేరే కాదు

16	స్వతంత్రాచ్చులు అనగా హల్లులతో చేరని అచ్చులు అకారము మొదలైనవి	15
	అస్వతంత్రాచ్చులు అనఁగా హల్లులతోచేరిన అచ్చులు తలకట్టు మొదలైనవి	15
	హల్లులు కకారము మొదలైనవి	38

అచ్చులలో హల్లులలో కూడా చేరినవర్ణములు పూర్ణానుస్వారార్ధానుస్వారవిసర్గలు. .	3
హల్లులకింద వ్రాయఁబడినహల్లుల రూపములు కావత్తు మొదలైనవి	8
నకారపొల్లు వలపలగిలక	2
వెరసిరూపములు	18

17 ం-ఇది నిండుసున్న—ఁ-ఇది అరసున్న—ఃఇది విసర్గ ఈమూఁడును ఒక అచ్చుకు పరముగానే యుండును అందము-ఇందఱు-వాఁడు-వీఁడు-అంతఃపురము-ప్రాతఃకాలము.

18 హ్రస్వాక్షరముమీఁద నుండెడునరసున్న నిండుసున్నయు నౌను కలఁగి-కలంగి-చెలఁగి-చెలంగి దీర్ఘాక్షరముమీఁద నుండెడునరసున్న అరసున్నగానే యుండును నిండుసున్న గాదు వాఁడు-వీఁడు హ్రస్వాక్షరముమీఁదఁగాని-దీర్ఘాక్షరముమీఁదఁగాని ఉండెడునిండుసున్న నిండుసున్నగానే యుండును అరసున్న గాదు అందము-చందము-కాంచి-వాంచి.

19 హల్లులకుపైన - తలకట్టు - దీర్ఘము - గుడి - గుడిదీర్ఘము - ఎత్వము - వత్వము - ఒత్వము - ఓత్వము - ఔత్వమున్ను పక్కను కొమ్ము-కొమ్ముదీర్ఘమున్ను క్రిందినుంచి ప్రక్కకు వత్రువసుడి - వత్రువసుడిదీర్ఘమున్ను కిందను ఋత్వమున్ను పైనకొంత క్రిందకొంత-ఐత్వమున్ను పైనకొంత పక్కనుకొంత-రెండవఒత్వము - ఓత్వమున్ను సాధారణముగా వ్రాయఁబడుచున్నవి

ఁ

20 ఖ-జ-ఙ-ఞ-ట-ణ-బ-అ-ల-యీపదివర్ణములున్ను-తలకట్టులేకనే అకారముతోఁ గూడినట్టు ఉచ్చరింపఁబడుచున్నవి.

ఁ

21 హల్లులకు దీర్ఘము చేర్చునప్పుడు-ఘ-ఝ-మ-య-యీనాలిగింటికి తలక ట్టుండఁగానే పక్కను దీర్ఘము వ్రాయఁబడుచున్నది ఘా-ఝా-మా-యా హాకారమునకు తలక ట్టుంచి పైన - ఁ-యీపొల్లు వ్రాయఁబడుచున్నది -హా ణాకారమునకు-దీర్ఘమైనా-ఁయీపొల్లు అయినా వ్రాయబడుచున్నది ణా-ణీ. ష స యీరెంటికి తలకట్టు ఉంచి అయినా - ఉంచకనయినా దీర్ఘము పెట్టవచ్చును షా-షా-సా-సా

ి

22 యకారము గుడిచేర్చకనే - ఇకారముతోఁ గూడినట్టు ఉచ్చరింపఁబడుచున్నది గుడి వ్రాయడము వాడిక లేదు - యి

ీ

23 గుడిదీర్ఘము చేర్చునప్పుడు - ఘ-ఝ-ష-స-యీనాలిగింటికి అన్నిటికివలె తలకట్టు పెట్టేస్థానమునందు చేర్చడము కాకుండా అక్కడగుడిపెట్టి ప్రక్కను దీర్ఘము వ్రాయడమున్ను కద్దు ఘీ-ఝీ-ఝీ-ఝీ-షీ-షీ-సీ-సీ మకారమునకు గుడి పెట్టి పక్కను దీర్ఘము వ్రాయుచున్నారు మీ యకారమునకు

గుడి పెట్టకనే పక్క-ను దీర్ఘముమాత్రము వ్రాయుచున్నారు. యీ హకారమునకు అన్నిటివలె నుండే రూపముకాకుండా - తలకట్టుస్థానమునందు గుడిపెట్టి పైన పొల్లు వ్రాయడము కద్దు. హీ - హీ

ఒత్తులు

24 కొమ్ము కొమ్ముదీర్ఘము - వట్రువసుడి - వట్రువసుడి దీర్ఘము చేర్చునప్పుడు ఖ-ఙ-ఝ-ఞ-ఠ-ణ-ఢ-ఱ-ల యీపది వర్ణములు తప్ప కడమవర్ణములకు తలకట్టుకూడా వ్రాయడమ్ము కద్దు కు-కూ-కృ-కౄ ప-ఫ-వ-యీమూఁడు వర్ణములకు కొమ్ము - కొమ్ముదీర్ఘము క్రిందినుంచి వ్రాయఁబడుచున్నవి పు-ఫు-పు-పూ-ఫూ-వూ

ఱ

25 ఱ్‌ఒత్వము చేర్చునప్పుడు హల్లుమీఁద పొల్లు వ్రాయుచున్నారు క్ష్ శ్చ్ శ్ష్ ట్ష్ మ్ష్

ఱా ఱు

26 ఘ-ఝ-మ-య ఈనాలుగువర్ణములు తప్ప కడమ వర్ణములకు ఒత్వము ఱా-ఱు యీరెంటిలోనొకటి చేర్చుచున్నారు కొ-కెం ఘ-ఝ-మ-య-ఈ నాలుగువర్ణములకు మొదటి ఒత్వము చేర్చడము లేదు రెండవ ఒత్వము చేర్చుచున్నారు. ఘొ-ఝొ-మొ-యొ

ఓత్వము

27 ఘు-ఝు-మ-య ఈనాలుగువర్ణములు తప్ప కడమ వర్ణములకు ఓత్వము చేర్చునప్పుడు - ో ాూా - ఈ రెంటిలో నొకటి చేర్చుచున్నారు ొో - కెూా ఘు-ఝు-మ-య అనువర్ణము లకు ఎత్వము పెట్టి పక్కనుదీర్ఘము వ్రాయుచున్నారు గాని యీ రెంటిలో నొకటిన్నీ చేర్చడము లేదు ఘెూా-ఝెూా-మెూా-యెూ ష-స-ఈ రెంటికిన్నీ ఆ రెండు ఓత్వములు గాకుండా ఎత్వము పెట్టి పక్కను దీర్ఘము వ్రాయడమున్ను కద్దు గనక మూఁడురూపములు ఘో-ఝెూా-ష్ా సో-స్ూా-సా

28 హకారమునకు - మొదటి ఓత్వము లేదు రెండవ ఓత్వము కద్దు పైన ఎత్వము పెట్టి పక్కను పొల్లు వ్రాయడ మున్ను కద్దు హూో - హ్ాో

వొత్వము

29 ఘు-ఝు-మ-య ఈనాలుగు వర్ణములకున్ను తల కట్టు పెట్టి పక్కను ఔత్వము చేర్చుచున్నారు కడమవర్ణము లకు తలకట్టు పెట్టేచోట చేర్చుచున్నారు ఘూా-ఝూా-మూా-యూా-ళూా-ఖూా-గూా-జూా

30 ఏపొల్లుకైనా కియావడి చేర్చునప్పుడు - దీర్ఘము-ఖొమ్ము - ఖొమ్ముదీర్ఘము ఈమూఁడును ఆపొల్లుకైనా కియావడి కైనా చేర్చవచ్చును న్యా-న్య-న్యు-న్యూ-న్యూ-న్యూా ఓత్వము

చేర్చవలసినప్పుడు హల్లుమీఁద ఎత్వము పెట్టి - కియావడికి దీర్ఘ ముప్రాయడమున్న కద్దు న్యో-న్యో-న్యో యుక్తము లైనప్పు డు- అన్నిహల్లులకంఁ బరముగా నుచ్చరింపఁబడుచున్న యచ్చు మొదటి హల్లుమీఁదనే వ్రాయఁబడుచున్నది హవ్యము హవ్యము

ఇది అక్షరలక్షణప్రకరణము

సంధిప్రకరణము

31 ఈతెలుఁగుభాషయందు సకల మైనశబ్దములును కళ లనియు ద్రుతప్రకృతు లనియు రెండు విధములు

కళలు

32 నేను తాను-అనుశబ్దములు తప్ప కడమ సమస్త మైనప్రథమాంతశబ్దములున్ను ఇప్పుడు తటము అని కొత్తగా పేరు పెట్టఁబడ్డ తృతీయాదివిభక్తులకు పూర్వమునందలి రూప మున్ను సమాసమునందు పూర్వపదమున్ను కూర్చి-గురించి-కై-కోసము - కోసరము-పట్టి - పట్టుఁడి-చేసి-నుండి - నుంచి-యొక్క - యొక - నిమిత్తము-విషయము ఈవిభక్తులున్ను

శబ్దములతుదనుండి నీవు చూచితివా-నీవు చూచితివె - నీవు చూచితివే-ఇత్యాదులయందు ప్రశ్నార్థకము లైన ఆకార-

ఏకార-ఏకారములున్ను నేన చూచితి-ఇతఁడె కొట్టెను-అప్పుడే పోయెను - ఇత్యాదులయందు ఏవకారార్థకము లైన అకార ఏకార ఏకారములున్ను—అతఁడు వచ్చునో రాఁడో - అతఁడు వచ్చునో రాఁడో ఇత్యాదులయందు సందేహార్థకము లైన ఒకార ఓకారములున్ను

విభక్తులను జేర్పఁ గూడని అట-కద-మఱి-ఏలా-ఱొరక-ఇంచుక-అంత-ఇవి మొదలుగాఁ గలమాటలున్ను

ఔరా-ఓహో-ఇత్యాదు లైన ఆశ్చర్యార్థకశబ్దములున్ను, భళి - శాబాసు - ఇత్యాదు లైన ప్రశంసార్థకశబ్దములున్ను అకటా-అయ్యో-ఇత్యాదు లైన సంతాపార్థకశబ్దములున్ను సంబోధనప్రథమాంతములున్ను

అపుడు-ఇపుడు-ఎపుడు అనేమాటలున్ను

ఁడు-దు-ది-వు-వి-ము-మి - మీ-ఁడీ-అనువర్ణములు అంతమందుఁ గల క్రియాపదములున్ను వర్తమానభూతార్థముల యందు కొట్టుచున్నాను - కొట్టినాను-అనునవి మొదలుగాఁ గల ఉత్తమపురుషైకవచనాంతములున్ను కొట్టి-చేసి-అనునవి మొదలుగాఁ గల క్త్వాప్రత్యయాంతములున్ను

కొట్టుచున్న-చేయుచున్న-అనునవి మొదలుగాఁ గల వర్తమానార్థకవిశేషణములున్ను-కొట్టిన - చేసిన-అనునవి మొదలుగాఁ గలభూతార్థకవిశేషణములున్ను-కొట్టని-చేయని-అనునవి మొదలుగాఁ గలవ్యతిరేకతద్ధర్మవిశేషణములున్ను-హల్లు పర

మైనప్పుడు కొట్టెడి-కొట్టెడు-కొట్టు-అనునవి మొదలుగాఁ గల తద్ధర్మవిశేషణములున్న ఇవి అన్నిన్నీ కళలు-అని చెప్పఁబడ్డుఁచున్నవి

ద్రుత ప్రకృతులు

33 కళలు అనే తరగతిలో చేరని-ఈభాషయంబలి సమస్తశబ్దములున్న-ద్రుతప్రకృతు లనఁబడును ద్రుత మనఁగా నకారము-అది కొనయందుఁ గలిగినశబ్దములు ద్రుతప్రకృతులు.

34 కొట్టక - చేయక - అనునవి మొదలుగాఁ గలవ్యతిరేకక్త్వాప్రత్యయాంతములు కళలలోను ద్రుతప్రకృతులలోనుం జేరుచున్నవి

35 తెలుఁగుభాషయందు రెండచ్చులు-అవ్యవహితములుగా నుండవు కాఁబట్టి - అజంతశబ్దమునకు అజాదిశబ్దము పరమైనప్పుడు సంధియైనా వచ్చును సంధి రాని పక్షమునందు రెండుశబ్దములనడుమను యకారమైనా ద్రుతమైనా వచ్చును. అనఁగా ఆరెండుశబ్దములలో పూర్వశబ్దము కళలలో చేరియున్నట్టయితే యకారమున్ను ద్రుతప్రకృతులలో చేరియున్నట్టయితే నకారమున్ను వచ్చును ఉదాహరణ హరి - అతఁడు - హరి యతఁడు చూచె - ఇతఁడు-చూచె నితఁడు

36 సంధి యనఁగా పూర్వశబ్దమునొక్క- తుద నుండెడు నచ్చుకున్న-పరశబ్దమునొక్క- మొదట నుండెడునచ్చుకున్న లోపము వచ్చి - ఆరెంటిస్థానమునందు - పరశబ్దాదియం దుండెడునచ్చు - ఆదేశముగా రావడము

37 ద్రుతప్రకృతికశబ్దములకును - హ్రస్వము లైనవక్ర ములకును - అనఁగా - ఎ-ఒ-అను వర్ణములకును - దీర్ఘాచ్ఛుల కును - అచ్చు పరమగునపుడు సాధారణముగా సంధి రాదు. విశేషవిధియున్నచోట వచ్చును ఉ నాచేత నయ్యె హరి నీఱించె రాము నీఱించె ఇతఁడె యేమొ యీశ్వరుఁడు నేజా యది గాడీ యిది శాలూ యిచ్చె ఇత డే యేమో యిం ద్రుఁడు లై యిచ్చె గ్లాయుదయించె

అకారాంతశబ్దములకు

38 అకారము కొనయందుఁ గలశబ్దమునకు అచ్చు పర మగునపుడు వికల్పముగా సంధివచ్చును ఉ మేనత్త - మేన యత్త - చేసినాతఁడు - చేసినయాతఁడు పూర్వశబ్దము కళలలో చేరినది గనుక సంధి రానపుడు యకారము వచ్చినది

39 ఇంక అనేశబ్దము ద్రుతప్రకృతిక మైనా అచ్చు పర మగునపుడు సంధి వికల్పముగా వచ్చును ఇంకేమి - ఇంక నేమి - పూర్వశబ్దము ద్రుతప్రకృతులలో చేరినది కనుక సంధి రాన పుడు నకారము వచ్చినది

40 అకారము కొనయందుఁ గలసంబోధనప్రథమాంత ములకును తత్సమశబ్దములకును స్త్రీవాచకములై ప్రథమైక వచనాంతము లైనఅచ్చుతెలుఁగుశబ్దములకును - అచ్చు పరమగు నపుడు సంధి రాదు ఉ కృష్ణుఁడ యిక్కఁడ రమ్ము మనుష్య లార యేగుండీ హంస యేది నెలఁత యిచ్చెను

ఇకారాంతశబ్దములకు

41 ఇకారము కొనయందుఁ గలశబ్దములకు - అచ్చుపర మగునపుడు సాధారణముగా సంధి రాదు ఉ కత్తి యొక్కఁడు.

42 భూతకాలమునందు మధ్యమపురుషైకవచనములైన-తి-తివి మధ్యమపురుష బహువచనమైన - తిరి ఉత్తమపురుష బహువచనమైన - తిమి ఇవి అంతమునందుఁ గల క్రియాపదములకు అచ్చుపరమగునపుడు సంధి నిత్యముగా వచ్చును ఉ నీవు సేవించి తంబను-సేవించితి వంబను మీరుసేవించితి రచ్యుతుని మేముసేవించితి మచ్యుతుని

43 భూతకాలమునందు ఉత్తమపురుషైకవచనమైన-తి ప్రథమపురుష బహువచనమైన-రి ఇవి అంతమునందుఁగల క్రియాపదములకు సంధి వికల్పముగా వచ్చును ఉ నేను సేవించి తచ్యుతుని సంధి లేనప్పుడు ద్రుతము - సేవించితి నచ్యుతుని వారు సేవించి రచ్యుతుని సంధిలేనప్పుడు యకారము సేవించిరి యచ్యుతుని

44 అది-అవి ఇది-ఇవి, ఏది-ఏవి ఏమి - ఎఱి - అనుశబ్దములకును- కి-అనుషష్ఠీవిభక్తికిని-వికల్పముగా సంధి వచ్చును. ఉ అదేమి - అది యేమి ఇది మొదలైనయుదాహరణములు చూచుకోవలసినది చేసిన దేమి చేసినది యేమి అని-అది-అవి-అనుశబ్దములు కొనయందుఁ గలశబ్దములనున్ను ఉదాహరింప వచ్చును సంధి లేనప్పుడు యకారము వచ్చినది రాముని కిచ్చెను-రామునికి నిచ్చెను సంధిరానప్పుడు నకారము వచ్చినది.

45 ఇకారము కొనయందుఁ గలశబ్దములకు - అయిన - ఎంత - అనుశబ్దములు పరమగునప్పుడు వికల్పముగా సంధి వచ్చును ఉ మేటయిన - మేటి యయిన పిండెంత - పిండి యెంత

ఉకారాంతశబ్దములు

46 ఉకారము కొనయందుఁ గలశబ్దములకు అచ్చు పరమైనప్పుడు సంధి నిత్యముగా వచ్చును

ఉ రాముఁడు - ఇచ్చెను = రాముఁ డిచ్చెను

47 నన్ను - నిన్ను - తన్ను - మమ్ము - మిమ్ము - తమ్ము అనెడుద్వితీయాంతములకును కొరకు - కు - అందు అనెడు విభక్తులకును ఎందు ఇందు అందు అనుశబ్దములకును చుకారాంత మై వర్తమానార్థక మైన అసమాపక క్రియకును అచ్చు పరమగునపుడు వికల్పముగా సంధివచ్చును ఉ నన్ను - ఏలుము - న న్నేలుము నన్ను నేలుము అనుచు - ఇట్లనియె - అను చిట్లనియె అనుచు నిట్లనియె చెప్పుచు - ఉన్నాఁడు - చెప్పుచున్నాఁడు చెప్పుచునున్నాఁడు ఇది మొదలైన యుదాహరణలు చూచుకోఁదగినది

48 సమస్త మైన వ్రస్వాంతశబ్దములకు - పరిమాణార్థకము లైన - ఎఁడు - అంత - అను శబ్దములును ఏసి - ఆకు - అనుశబ్దములును సంజ్ఞావాచకములకుఁ జేర్చఁబడ్డప్పుడు - అయ్య అమ్మ - అక్క - అన్న - అవ్వ - అప్ప - అత్త - అనుశబ్దములును

పరము లగునపుడు నిత్యముగా సంధి వచ్చును ఉ చేర + ఎడు - చేరెడు చిట్టి + ఎడు - చిట్టెడు తూము + ఎడు- తూమెడు గిన్నె +ఎడు - గిన్నెడు పోక + అంత-పోకంత ఎనిమిది + ఏసి - ఎనిమిదేసి మామిడి + ఆకు - మామిడాకు కామాక్షి+అమ్మ - కామాక్షమ్మ ఇవి మొదలైనవి

49 దోసిలి - గుప్పిలి - పిడికిలి - పుడిసిలి - కాగిలి అనుశబ్దములకు ఎడు అనునది పరమైనపుడు-ఆశబ్దముల లి-వర్ణ మునకు లోపము వచ్చి - తర్వాత సంధి వచ్చును ఉ దోసిలి- ఎడు - దోసెడు గుప్పిలి - ఎడు - గుప్పెడు పిడికిలి - ఎడు - పిడికెడు పుడిసిలి - ఎ డు - పుడిసెడు కాగిలి - ఎడు - కాగెడు

50 అజంతశబ్దములకు క్లీబవర్ణములు పరమగునపుడు రెండుశబ్దములనడుమను - యకారముగాని నకారముగాని రాదు సంధియు లేదు

ఉ అతడు ఋషి - వచ్చె ఋషి

51 అజాది యై - అజంత మైనశబ్దము ద్విరుక్తమై నప్పుడు సంధి వచ్చును ఉ అన్నన్న ఔరౌర ఏమేమి ఓహూహూ

52 సమాసమునందు సర్వనామములైన - అది - అవి - అనుశబ్దములయొక్క - అకారమునకు వికల్పముగా లోపము వచ్చును ఉ కాఁపు + అది - కాపుఁది కాపఁది అకారము లోపమురానప్పుడు - ఉకారమునకు సంధివచ్చినది ఔపన +

అది - బొపనది బొపనయది అకారమునకు లోపము రాన ప్పుడు దానికి యకారము వచ్చినది

53 సమాసమునందు-ఉ-ఊ-ఋ అంతమునందుఁ గల శబ్దములకు అజాదిశబ్దము పరమగునప్పుడు - రెండుశబ్దముల నడుమను నకారము వచ్చును ఉ మోమునందము శాలూ నంచు విధాతృనునికి కొన్నిశబ్దములకు ఇల్లుశబ్దము పరమగు నప్పుడు నడుమను రేఫము వచ్చును ఉ పొదరిల్లు బొమ్మరిల్లు

54 కళాశబ్దములకు హలాదిశబ్దము పరమైనప్పుడు లోపముగాని - ఆగమముగాని రాదు - ఈక్రిందఁ జెప్పఁబడు నుదాహరణలయందు మాత్రము ఆదేశము వచ్చును

55 ప్రథమాంత మైనశబ్దముకంటెను అప్పుడు-ఇప్పుడు-ఎప్పుడు అనుశబ్దములకంటెను డు - దు - ది - అనువర్ణములు అంతమునందుఁ గల క్రియాపదములకంటెను పరము లైన - కచటతప-లకు గసడదవ-లు క్రమముగా వచ్చును ఉ కలిమి గలిగె కలిమి సెందె అతఁడు డక్కులవాఁడు లేమి దీరె కలిమి వోదు దానము సేసె అప్పుడు - ఇప్పుడు - ఎప్పుడు సూచె । చూచుచున్నాఁడుగదా చూడదుగదా చూచు చున్నదిగదా చేకారమునకున్ను సకారమువచ్చును అతఁడు సల్లనివాఁడు

56 అచ్చుతెలుఁగు శబ్దములకంటె పరమైన సంస్కృత శబ్దసంబంధి కచటతపలకు - గసడదవలు రావు ఉ ధీర కరు

ఱించె అతఁడు చలించె వాఁడు టంకాయుధుఁడు ఇతఁడు తామరసాక్షుఁడు ఆమె పద్మాక్షి

57 కాక్వర్థమునందును - సంబోధనయందును అవ్యయమునందును - కర్మధారయసమాసమునందును - అచేతనార్థక శబ్దమునందును ప్రథమాంతముకంటెను పరంబు లగు కచటతపలకు గసడదవలు వికల్పముగా వచ్చును ఉ కాక్వర్థమునందు నిను గొనియాడశక్యమే - తాపసమందార - దాపసమందార సంబోధనయందు రామా-కొనియాడెద నిను-గొనియాడెదనిను రామా - తమాలనీల-దమాలనీల అవ్యయమునందు నీకొడుకు - చిరంజీవి - సిరంజీవి కర్మధారయసమాసమునందు విద్వాంసుఁడైన - తనయుఁడు - దనయుఁడు అచేతనార్థశబ్దమునందు గోడ - తాఁకెను - దాఁకెను

58 ప్రథమాంతముకంటె పరమైన పకారమునకు యతిస్థానమున రాదు ప్రాసస్థానమునందు నిత్యముగా వచ్చును. యతిప్రాసభిన్నస్థలములయందు వికల్పముగా వచ్చును ఉ ఆదిపర్వమునందు భూసుతుఁడైన బ్రాహ్మణుఁడు పుట్టఁగఁ దోడనె పుట్టు నుత్తమ జ్ఞానము ఈపద్యములో మొదటిపాదమునందు మొదట నున్న - భూ అనుఁబర్ణమునకు దశమస్థానమందున్న - పు అనువర్ణము వర్గయతిగాఁ జెల్లినది పకారమునకు వకారము రాలేదు వసుచరిత్రయందు వివిధోర్వీపతులఁ జగన్నుతుల ము న్వీక్షింపమో వారిపెం పు వరీక్షింపమో నింపమో చెలిమి యే భూపాలునం డైన ఈపద్యమునందు

రెండవపాదములో ప్రాసస్థానమునం దున్న - పరీక్షింపమొ అనుపదమునందలి మొదటి పకారమునకు వకారము నిత్యముగా వచ్చినది సత్యము పల్కెను - సత్యము వలికెను - ఇక్కడ యతిప్రాస భిన్నస్థలము గనుక పకారమునకు వకారము వికల్పముగా వచ్చినది

59 ద్వంద్వసమాసంబునందు "పదంబుకంటె పరము లైన కచటతపలకు - గసడదవలు వచ్చును ఉ కూరగాయలు కాలునేతులు కొక్కుడుకక్కులు అన్నదమ్ములు ఊరువల్లెలు.

60 ద్రుతప్రకృతిక శబ్దమునకు హల్లు పరమగునపుడు-ఆ ద్రుతమునకు స్వత్వముగాని - సంశ్లేషగాని - లోపముగాని వచ్చును స్వత్వ మనఁగా - ఆద్రుతము - ఇకారముతో గాని ఉకారముతో గాని కూడుకొని - నివర్ణనువర్ణములు కావడము. సంశ్లేష యనఁగా - పైహల్లుతోఁ గలుసు కోవడము - బిందువనఁగా నున్న కావడము లోప మనఁగా-అగుపడక పోవడము.

61 స్వత్వము వచ్చునపుడు-ఇ-ఈ-ఐ-ఇవి కొనయందుఁ గలశబ్దములపై నుండెడు ద్రుతము - నివర్ణ మవును ఇతరము లైన యచ్చులు కొనయందుఁ గలశబ్దములపై నుండెడు ద్రుతము - నువర్ణ మవును ఉ హరిన్ + చూచె - హరిని చూచె శ్రీన్ + సమర్పించె - శ్రీనిసమర్పించె మార్గమున్ + వచ్చెను - మార్గమునువచ్చెను గుట్టమున్ + కొనెను - గుట్టమునుగొనెను నివర్ణకనువర్ణములిఁది ద్రుతమునకు స్వత్వమురాదు

62. ద్వితీయైకవచన మైన - నివర్ణకమునకు లోపము వచ్చినతరువాత - నేరూపము నిల్చుచున్నదో దానిద్రుతము నకు స్వత్వము-నివర్ణముగానే యుండును.ఉ. రాము+చూచెను రాముని జూచెను.

63. ద్రుతప్రకృతిక శబ్దములకంటె - పరము లైన కచటతపలకు క్రమముగా - గజడదబలు వచ్చును. ద్రుత మునకు స్వత్వముగాని - బిందువుగాని - వచ్చును. దీర్ఘాక్షరము కంటె పరముగా పూర్ణబిందువు రాదు. ఉ. హరిన్ + కొలు తును - హరిని గొలుతును - హరిం గొలుతును జేజే + కొలు తును - జేజేనుకొలుతును - జేజేఁగొలుతును.

64. రడఢదధరళ - ఈయాఱువర్ణములకు - రాదులని పేరు గజబమ - ఈనాలుగు వర్ణములకు - గాదు లని పేరు. ఈపదివర్ణములకును గరాదు లని పేరు.

65. ద్రుతప్రకృతిక శబ్దములకంటె - సరళవర్ణము గాని స్థిరవర్ణము గాని పరమైనప్పుడు - ద్రుతమునకు స్వత్వమైనా లోపమైనా సంశ్లేషమైనా వచ్చును. [illegible]మైనప్పుడు సంశ్లేష రాదు-గఱాదులు పరమైనప్పుడు బిందుపూర్ణ[illegible]-దీర్ఘాక్షరముకంటె పరముగా పూర్ణబిందువు రాదు. అనఁగా గాదులు పరమైనప్పుడు బిందుస్వత్వలోప సంశ్లేషములచేతను నాలుగు రూపములు. రాదులు పరమైనప్పుడు - బిందుస్వత్వ లోపములచేత మూఁడురూపములు. ఱరాదిభిన్నములైన సరళ

Jnana Kendra

స్థిరవర్ణములు పరమైనప్పుడు స్వత్వలోపసంశ్లేషలచేతను మూఁడు రూపములు. ఉ. అరిని గెలిచె - అరి న్గెలిచె - అరిన్ * గెలిచె - అరిఁ గెలిచె - అరిం గెలిచె - అరి గెలిచె. వాఁడు రాఁగాను గెలిచె - రాఁగాన్గెలిచె - రాగాన్ గెలిచె - రాఁగా గెలిచె. వచ్చెనుడాం-ఁడాం-ండాం-డాం-భిక్షుఁడు. అరుల-నుఖం-న్ఖం-న్-ఖం-ఖండించె.

66. శబ్దముల కొనసుగాని నడుమనిగాని ఉన్న -ఇయ-అను దానికి-ఎ-య-ఈ రెంటిలో నొకటి వికల్పముగా వచ్చును. ఉ. ముత్తియము-ముత్తెము-ముత్యము-కన్నియ-కన్నె-కన్నక.

67. వర్తమానార్థక మైన చువర్ణము పరమైనపుడు నువర్ణముయొక్క - ఉకారమునకు లోప మైనా - నువర్ణమునకు పూర్ణబిందు వైనా వికల్పముగా వచ్చును. ఉ. అనుచు - అన్చు - అంచు కనుచు - కన్చు - కంచు - వినుచు - విన్చు - వించు.

68. వర్తమానార్థక మైనచువర్ణము పరమైనప్పుడు దీర్ఘాంతరము పూర్వమునందుఁ గల నువర్ణమునకు వికల్పముగా ఉకారలోపము మాత్రమ్ము వచ్చును - బిందువు రాదు. ఉ. మానుచు-మాన్చు పూనుచు - పూన్చు.

69. క్రియలనడుమ నున్న - ను - లు - డు - రు - అు అనువర్ణములకు ఉకారలోపము వికల్పముగా వచ్చును. ఒక

* నకారమును పై హల్లులాఁజేర్చి వ్రాయకపోయినా సంశ్లేషయనే తెల్పవలసినది.

లఘువు పూర్వమునందుఁ గల - డు - రు - అు వర్ణములకు ఉకార లోపము రాదు. పెనుచు - పెన్చు మానుపు - మాన్పు! పలుకు - పల్కు తేనుపు - తేన్పు పూడుచు - పూడ్చు కూరుచు - కూర్చు ఆఱుచు - ఆఱ్చు తుడుచు - విడుచు - కఱుచు - ఇవి ఒకలఘువు పూర్వమునందుఁ గలవి గనుక ఉకార లోపము లేదు.

70. అపుడు - ఇపుడు - ఎపుడు - అనుశబ్దములయొక్క పకారమునకు ద్విత్వమైనా - పకారము మీఁది ఉకారమునకు లోపమైనా వికల్పముగా వచ్చును. ఉ. అపుడు - అప్పుడు - అప్డు ఇపుడు - ఇప్పుడు - ఇప్డు. ఎపుడు - ఎప్పుడు - ఎప్డు.

71. శబ్దముల నడుమనున్న - ను - లు - డు అను వర్ణముల యొక్క ఉకారమునకు వికల్పముగా లోపమువచ్చును. ఉ. కినుక - కిన్క చిలుక - చిల్క గాడుపు-గాడ్పు - ఇంకా కొన్నిచోట్ల - అకార ఇకారములకు లోపము వచ్చును! ఉ. పలక - పల్క కలికి - కల్కి. మఱియుంగొన్నిచోట్ల - ఉకార లోపమువచ్చును అది ప్రయోగమువల్ల తెలుసుకోవలసినది కారొప్పోతు - కారుపోతు కొల్పులి - కొలుపులి.

72. శబ్దముల నడుమనుగాని తుదనుగాని - ఉండెడు - గకారమునకు కొన్నిచోట్ల వికల్పముగా వకారమువచ్చును ఉ. పగడము - పవడము తీగె - తీవె.

73. గ్రామ్యభాషయందు హల్లులకు క్రిందనున్న - క్రారావడిలోపించును - ఉ. త్రాడు - తాడు ప్రోగు - పోగు వ్రేలు - వేలు

74. -లఘువులనియు - అలఘువులనియు - యరలవలు రెండువిధములుగా నుండును. హరియతేండు - ఇత్యాదిస్థల ములయందు - అచ్చుకంటె పరమైన యచ్చునకు వచ్చిన యకా రము లఘుయకారము చాయలు, కాయలు - ఇత్యాది స్థలముల యందు స్వభావముగానున్న యకారము - అలఘు యకారము. అక్షరసముదాయములో యకారమునకు తర్వాత వ్రాసిన వర్ణము - లఘురేఫ దానికి తర్వాత వ్రాసిన వర్ణము - అలఘురేఫ అదే శకటరేఫ అనిన్ని బండి ఱ అనిన్ని చెప్పఁబడు చున్నది. శకటరేఫకు తర్వాత నున్న వర్ణము లఘులకారము ఱ్కారమునకు పూర్వమునం దున్న వర్ణము అలఘులకారము. అతడు వలిగె - ఇత్యాదిస్థలములయందు పకారమునకు వచ్చిన వకారము లఘువకారము వలసెను - వచ్చెను - ఇత్యాదుల య్లందు స్వభావముగా నున్న వకారము - అలఘువకారము. లఘువులు నలఘువులునైన - యకార - లకార - వకారములకు యతిప్రాసలందు మైత్రిగలదు లఘురేఫకు అలఘురేఫకు మైత్రిలేదు. ఎట్లంటే. గీ. నీళ్లుపాలును గలసినట్లుల్ల ప్రొద్దు నాయహివిభూషణుఁడు నీవుఁబాయకుండుఁ డనుచుఁ జెలిక త్తె పల్క- హిమాచలాత్త భవ ముఖాబ్జము వంచి సిగ్గువడి యుండె. ఈ పద్యములో మొదటిపాదమునందును రెండవ

పాదమునందును నాలవపాదమునందును లఘువులు నలఘువు లైన లకార యకార వకారములకు ప్రాసమైత్రి చెప్పియున్నది.
గీ. తెక్కలుగలట్టి పెనుపాప తేండ్లవంటి కఱకుటమ్ములఁ
శుంభ నుక్కణుగనేసి పరమ కళ్యాణి గిరికు లేశ్వరతనూజ ।
రణవినోదంబు సలిపె నిర్జరులు పొగడ. ఇక్కడ పూర్వార్ధము నందు అలఘు రేఫకును - ఉత్తరార్ధమునందు లఘు రేఫలకును - యతిప్రాసమైత్రి చెప్పియున్నది. ఈ లఘ్వలఘు భేదము సంస్కృతభాషయందు యకార వకారములకు కలిగియున్నది ప్రాకృతభాషయందు లకారమునకు కలిగినది ఈ యాంధ్ర భాషయందు రేఫకుఁ గూడా కలిగినది.

75. చనియెు - కనియెు - ఇవి మొదలుగాఁగల భూతార్థ క్రియలయందలి యకారమున్ను చనియెద - కనియెదు - ఇవి మొదలుగాఁగల భవిష్యత్క్రియల యందలి యకారమున్ను - ఎత్వముతోఁ గూడుకొనియుండును చాయలు-కాయలు-ఇవి మొదలుగాఁగల చోట్లనుండెడు యకారము తలకట్టుతోఁ గూడియుండును.

76. ప్రాప్త్యర్థకమైన పడుధాతువు పరమగునపుడు ప్రథమా విభక్తిసంబంధియైన ముకారమునకు లోపమైనా పూర్ణబిందువైనా వికల్పముగా వచ్చును. ఉ. భయపడు - భయంపడు - భయముపడు. ఏని శబ్దముయొక్క ఇకారమునకు అచ్చుపరమగునపుడు వికల్పముగా లోపము వచ్చును. ఉ. హరునేనంబనేని - హరునేని యంబనేనిం గొలిచెదను.

77. సమాసమునందు - ఉకారాంత శబ్దములకు పరుష వర్ణములుగాని సరళవర్ణములు గాని పరమగునపుడు రెండు శబ్దముల నడుమను నిండు సున్న వచ్చును - పరముగా నున్న పరుషవర్ణములు సరళవర్ణము లవును. ఉ. గండుంగోయిల । నునుపుంజెక్కు-లు మురువుండెక్కు-లు సొగసుందలిరులు । కులుకుంబలుకులు తళుకుంగజ్జెలు అలరుం జొంపము పొలుపుండాలు వలపుందిన్నెలు కఱకుంబల్లెము.

78. సమాసమునందు - తోడ - చేత - వలన అను విభక్తులకు గొనసున్న అకారమునకు ఇకారము వచ్చును. ఉ. నీ తోడిచెలిమి మాచేతిపోరు నీవలనికూరిమి. అందు అను విభక్తియొక్క-ఉకారమునకు - అలి అసునది వచ్చును । నీ యందలి భక్తి.

79. తాను - నేను - అను శబ్దములయొక్క- నుకారము హల్లుపరమగునపుడు వికల్పముగాలోపించును. ఉ. తాఘనుఁడు-తాను ఘనుఁడు నే ఘనుఁడను - నేను ఘనుఁడను.

80. కొన్ని పద్యములయందు కొన సున్న ద్రుతము లోపించును. ఉ. గీతపాదము. అలరెనెత్తావి కేళీవనాగ్రసీమ. ఇక్కడ ద్రుతము లోపించినది. క. ఆవనజగర్భపంపున రైవతుఁడను రాజుదెచ్చి రామున కిచ్చెఁ రేవతి యనియెడు కన్యను భూవర మును వింటిగాదె బుద్ధిందెలియన్. ఇక్కడ ద్రుతము లోపించినది కాదు.

81. అనుకరణమునందు అహమ్ శబ్దము మొదలుగాఁ గల శబ్దముల మకారమునకు ద్విత్వము వచ్చును నమశ్శబ్దము మొదలుగాఁ గల శబ్దముల విసర్గకు లోపము వచ్చును. ఉ. అహమ్మనియె. కిమ్మనియె. దేవదేవాయనమ యని పలికిరి.

ఇది సంధిప్రకరణము.

విశేష్యప్రకరణము

82. తెలుఁగుభాష - దేశ్యము - తత్సమము - తద్భవము - గ్రామ్యము - అని నాలుగువిధములుగా నుండును. దేశ్యము రెండునిగమములు. అచ్చుదేశ్య మనియు అన్యదేశ్య మనియు. అచ్చుదేశ్య మనఁగా తెలుఁగుదేశపుమాటలు. అన్యదేశ్య మనఁగా తెలుగు విభక్తులుచేర్చి వలుకఁబడుచున్న ద్రావిడాదిదేశ్యములమాటలు. తత్సమ మనఁగా తెలుఁగువిభక్తులను చేర్చి వలుకఁబడుచున్న సంస్కృతప్రాకృతశబ్దములు. తద్భవ మనఁగా వర్ణలోపాగమాదులచేత వికారమునఁబొంది తెలుఁగు భాషయందు వ్యవహరింపఁబడుచున్న సంస్కృతప్రాకృతశబ్దములు. గ్రామ్య మనఁగా లక్షణమునకు విరుద్ధముగా సర్వజనులచేత సాధారణముగా వ్యవహరింపఁబడుచున్నమాటలు. అవి గ్రంథములయందు ప్రయోగింపఁబడవు - ఎక్కడనైనా ఒకటొకటిమాత్రము ప్రయోగింపఁ బడుచున్నది.

83. ఇంకమీఁద - విశేష్యప్రకరణము - విశేషణప్రకరణము - క్రియాప్రకరణము - చెప్పఁబడఁబోవుచున్నవి. ఆమాఁటితో ప్రతిప్రతికరణమునందును - దేశ్యశబ్దములు వేరే తత్సమశబ్దములువేరే చెప్పఁబడుచున్నవి. తద్భవశబ్దముల యందును అన్యదేశ్యశబ్దములయందును ముఖ్యముగా విశేష్యశబ్దములే కలిగియుండుటచేత తద్భవశబ్దములును అన్యదేశ్యశబ్దములును విశేష్యప్రకరణమునందు మాత్రమే చూపింపఁబడుచున్నవి. తద్భవాన్యదేశ్యశబ్దములలో నెక్కడనైనా ఒకానొక విశేషణశబ్దముగాని క్రియాపదముగాని కలిగియుంటే విశేషణప్రకరమునందును క్రియాప్రకరణమునందును చెప్పఁబడ్డసూత్రములే వీటికి నుపయోగింపఁజేసుకోవడము సులభముగా నుండును. గ్రామ్యము ముఖ్యముగా శీఘ్రోచ్చారణవల్ల సంక్షిప్తములైన తెలుఁగుమాటలు గనుక - వాటిని గురించినలక్షణములు ప్రత్యేకముగాఁ జెప్పుట మాని ఆయాస్థలములయందే చెప్పఁబడుచున్నవి.

దేశ్యశబ్దములు

విభక్తులు

84. తెలుఁగుశబ్దములమీఁద వచ్చునట్టివిభక్తులు ఈక్రింద వ్రాయఁబడుచున్నవి. డు-ము-వు-లు- ఇవి ప్రథమావిభక్తి. అందులో - డు-ము-వు- ఇవి ఏకవచనములు. లు-ఇది బహువచనము ని-ను-ల- కూర్చి-గురించి-గురిఁచి- ఇవి ద్వితీయా

విభక్తి.ఇందులో - ని-ను- ఇవి ఏకవచనములు ల - ఇది బహు వచనము. కూర్చి-గురించి-గురించి-ఇవి ఏకవచనములు బహు వచనములయందు రెంటను వచ్చును. చేత-చే-తోడ-తో తోడుత-అఱు-అఱుత-పొంటె-మై-మెయి- ఇవి తృతీయా విభక్తి. కై - కొరకు - కోసము - కోసరము - పొంటె - ఇవి చతుర్థివిభక్తి. వల్ల - వలన - కంటె - గుండా- నుండి - నుంచి పట్టి - పట్టుడి -పట్టుండి-చేసి - పారుడి-ఇవి - పంచమీవిభక్తి. కి-కు - యొక్క-లో - లోపల - ఇవి షష్ఠీవిభక్తి. అందు-న - లో-లోపల - విషయము, నిమిత్తము = ఇవి సప్తమీవిభక్తి. తృతీయావిభక్తి మొదలుకొని చెప్పబడ్డప్రత్యయములు - ఏక వచన బహువచనములయందు రెంటను వచ్చును. న - అనునది ఏకవచనమునందుమాత్రమే వచ్చును.

85. ఈ విభక్తులు ఈక్రిందఁ జెప్పఁబోయ్యేసూత్రముల ప్రకారము - ఏశబ్దమునకైనా చేర్చఁబడవచ్చును.

86. కూర్చి - గురించి - గురించి - పట్టి - పట్టుడి పట్టుండి - చేసి - ఈవిభక్తులు పరమైనప్పుడు పూర్వము నందున్న శబ్దము ద్రుతప్రకృతికముగా నుండును. రాముం గూర్చి - అని.

87. కి - కు - అనేప్రత్యయములను దేనికంటే దానికిఁ జేర్చఁగూడదు. ఇ - ఈ - ఐ కొనయందుగలతటమునకు కి - అనునది చేర్చఁబడుచున్నది. హరికి - శ్రీకి కడమయచ్చులు.

కొనయందుగల తటమునకు - కు అనునది చేర్చఁబడుచున్నది. దొరకు - పెట్టెకు. ఉ - ఊ - ము - అంతమునందుగల తటము నకున్ను కువర్ణకమునకున్ను నడుమను నవర్ణముపచ్చును. రామునకు - శాలూనకు - విధాతృనకు.

88. ఉకారాంతమైన జడవాచకశబ్దముల తటమునకు మాత్రము - న అనేప్రత్యయము చేర్చఁబడుచున్నది. కాగి దమున వనమున.

89. ఉ - ఊ - ము - అంతమునందుఁగల తటము కళలతో చేరినపై నా - అందు అనునది మొదలుగాగల అజాది విభక్తి పరమైనప్పుడు దానికి నకారము వచ్చును. రామునందు-శాలూనందు-విధాతృనందు. అందు అనునది మొదలుగాఁగల అజాదివిభక్తి పరమైనప్పుడు - బ - తటముయొక్క లకారము నకు పూర్వము సంధిప్రకరణములోఁ జెప్పినసూత్రమువల్ల సంధి వికల్పముగా వచ్చును. రాములందు - రాములయందు.

90. గుణవాచకమైనశబ్దముకంటె పరముగా - పట్టి - పట్టుఁడి - పట్టుఁడి - అనేవిభక్తులు వచ్చును. ధర్మవాచకమైన శబ్దముకంటె పరముగా - మెయి - మై - చేసి - అనేవిభక్తులు వచ్చును ఉ జ్ఞానముఁబట్టి భక్తిఁజేసి జ్ఞానమువల్ల - భక్తి వల్ల - అని అర్థము.

91 తెలుఁగుభాషయందలి విశేష్యశబ్దములకు - ఏక వచనము - బహువచనము - అని రెండువచనములు గలవు.

ఒకవస్తువును జెప్పునది ఏకవచనము అనేకవస్తువులను జెప్పునది బహువచనము. స్త్రీలింగ పుంలింగ నపుంసక లింగము లని మూఁడులింగములు గలవు. పురుషవాచకశబ్దములు పుంలింగ ములు స్త్రీవాచకశబ్దములు స్త్రీలింగములు: జడపశ్వాదివాచక శబ్దములు నపుంసకలింగములు.

92. తత్పురుషసమాసమునందు పూర్వపదమున్ను తృతీయాదివిభక్తులు పరమైనప్పుడు పూర్వమునం దున్నరూప మున్ను - తటము - అని చెప్పఁబడుచున్నది. ఏకవచన విషయము నందు - ఏతటము అనిన్ని బహువచనవిషయమునందు-బతటము అనిన్ని చెప్పఁబడును. కూర్చి-గురించి-గురిఁచి ఇవి పరమగునప్పు డున్ను పూర్వభాగమునకు తటసంజ్ఞ కద్దు.

93. ప్రథమావిభక్తి - ద్వితీయావిభక్తి - తటము ఈ మూఁడును ముఖ్యముగాఁ దెలియవలసినది. తటము తెలి యంగానే తటవిభక్తులు తెలియుచున్నవి. తటవిభక్తు లనఁగా తృతీయ మొదలుగాఁగల విభక్తులు. ఈక్రిందఁ జెప్పంబడునట్టి సమస్తశబ్దములకు నుపయోగించెడుసూత్రములు సకలవిభక్తుల యేర్పాటును తెలియఁజేయుచున్నవి.

ఏకవచనము

94. తెలుఁగు భాషయందు విశేష్యశబ్దములలో ఒక్క-కైనా హలంత శబ్దము లేదు. వాటి ప్రథమైక వచనాంత రూపము అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఐ ఒ ఓ ఔ-ఈ అచ్చులలో

నొక యచ్చును కొనయందు గలదిగా నుండును. దొర-నవలా- కత్తి-గాడీ-అందము-శాలూ-పెట్టె-కై-ఇవి మొదలైనవి.

95. వీ-తటము ఇంకమీఁదఁ జెప్పఁబోయ్యెడు రీతిగా ఆయాతరగతికి వేరువేరుగా నుండును.

96. సమస్త శబ్దముల ద్వితీయైక వచనాంతరూపంబును వీ-తటరూపంబును ఒక్కవిధముగానే యుండును - అయితే ద్వితీయాంతము ద్రుతప్రకృతులతోఁ జేరినది తటము కళా శబ్దములలోఁ జేరినది ఈ రెండిటికి ఈ భేదమునప్ప మఱికియే భేదమున్ను లేదు. ఇంకమీఁద శబ్దరూప నిష్పత్తియందు తటమును జూపించు నప్పుడు దానికి కలిగినరూపమే వ్రాయఁబడును. ద్వితీయాంతమును జూపించునప్పుడు అది ద్రుతప్రకృతికము గనుక దానికి మఱియొక శబ్దము పరమగునప్పుడు ద్రుతమునకు వచ్చునట్టి స్వత్వబిందువులు మొదలైనవాటికి సూచకముగా ఇ-ఈ ఐ కొనయందుగల తటమునకు - నివర్ణమున్ను - ఇతరమైన అచ్చులు కొనయందుఁగల తటమునకు-నువర్ణమున్ను - చేర్చి వ్రాయఁబడును. అయితే ప్రథమైక వచనాంతమైన శబ్దము కొన నున్న ఁడు వర్ణము - ని - వర్ణమైనందువల్ల నిష్పన్నమైన తటమునకు నివర్ణము చేర్చఁబడదు

97. సంబోధనయందు వీకవచనము ప్రథమైక వచనాంతము వలెనైనా ఉండును - దానికొన నున్న యచ్చును దీర్ఘముగాఁ జేయడము చేతనైనా అవును. ప్రథమైక వచనాంతము-

ఉకారాంతముగా నుంచే - ఆ ఉకారముపోయి - అకారమైనా-ఆకారమైనా వచ్చును.

98. వీ-తటమునకు - చేత - తో - అనునవి మొదలైన ప్రత్యయములను జేర్చుటచేత - ఏతటవిభక్తి నిష్పన్నమగుచున్నది.

బహువచనము

99. ప్రథమా బహువచనాంతరూపము ఆయా తరగతి ప్రకారము ప్రథమైక వచనాంతరూపమువల్ల నుంచి - వేరువేరుగా నిష్పన్నమగుచున్నది. అది - లు - అనే ప్రత్యయము కొనయందుఁ గలదిగా నుండును.

100. బ-తటము ప్రథమా బహువచనాంతముయొక్క-కొన నున్న లు వర్ణమును లవర్ణముగాఁ జేయడముచేత నిష్పన్నమవుచున్నది.

101. ద్వితీయా బహువచనాంతంబును-బ-తటంబును - ఒక్కవిధముగానే యుండును. అయితే ద్వితీయాంతము ద్రుత ప్రకృతులలోఁ జేరినది తటము కళలలోఁజేరినది ఇంకమీఁద శబ్దరూప నిష్పత్తియందు తటమును జూపించునప్పుడు దానికి కలిగినరూపమే వ్రాయఁబడును. ద్వితీయాంతమును జూపించునప్పుడు - అది ద్రుతప్రకృతులలోఁ జేరినది గనుక దానికి మఱి యొక శబ్దము పరమగునపుడు ద్రుతమునకు వచ్చునట్టి స్వత్వబిందువులు మొదలైనవాటికి సూచకముగా వాటిలో నొకటైన - నువర్ణము - తటమునకుఁ జేర్చి వ్రాయఁబడును.

102. సంబోధనయందు బహువచనము-ప్రథమాబహు వచనాంతముయొక్క కొన నున్న - ఉకారముపోయి-ఆర అను నదిగాని - ఆరా అనునదిగాని వచ్చుటచేత నిష్పన్న మవు చున్నది.

103. బ - తటమునకు - చేత-తో - అనునవి మొదలైన ప్రత్యయములను జేర్చుటచేత - బ - తట విభక్తి నిష్పన్న మవుచున్నది.

104. ఓరి-ఓసి-ఓయి-ఓ-ఇవి సంబోధన ప్రథమాంతము నకు పూర్వమునందు వికల్పముగా చేర్చఁబడును. అందులో మొదటిది నీచపురుష సంబోధనయందును - రెండవది నీచస్త్రీ సంబోధనయందును - మూఁడవది సమానపురుష సంబోధన యందును - ప్రయోగింపఁబడును. ఈ మూఁటికి ఏకవచనము నందే ప్రయోగము. కడపటిది - ఏకవచనము నందును బహు వచనమునందును - గొప్పవారినిగాని - సమానులనుగాని - నీచులనుగాని పిలుచుటయందును ప్రయోగింపఁబడును.

105. జడవాచకమైన శబ్దముమీఁద ద్వితీయార్థము నందు ప్రథమావిభక్తి వికల్పముగా వచ్చును-మేడ సూచెను - మేడను జూచెను.

106. ఉకారాంతము కానిజడవాచకశబ్దముమీఁదను - తృతీయా పంచమీ సప్తమ్యర్థములయందు ద్వితీయావిభక్తి వికల్పముగా వచ్చును. కత్తిని నరికెను. నేల నుండెను.

107 న - అనే సప్తమీ విభక్తి - తృతీయార్థమునందు వికల్పముగా వచ్చును. బల్లెమున పొడిచెను.

108. దేశ్యశబ్దములు-అనఁగా తెలుఁగుదేశపుమాటలు- తత్సమతద్భవ గ్రామ్యశబ్దములకంటెను నెక్కువగా నున్నవి। ఆశబ్దముల రూపనిష్పత్తినిగురించి చెప్పఁబడునట్టి సూత్రములు- ఇతరమైన మూఁడువిధముల మాటల రూపనిష్పత్తికి నుపయోగించును - కాఁబట్టి మొదట దేశ్యశబ్దములనుగురించి చెప్పఁబడుచున్నది.

109. దేశ్యశబ్దములు రూపనిష్పత్తి చేయుటయందు మూఁడు తరగతులుగా విభజింపఁబడ్డవి. ప్రథమైకవచనమునందు- ఁడువర్ణము కొనయందుఁగల పురుషవాచకములైన శబ్దములు మొదటితరగతిలోఁ జేరినవి. వీటికి ప్రథమదేశ్యము లని పేరు. ఆము-ఎము-ఆను అనువి కొనయందుఁగల్గిగి రెంటికంటెనధిక కములైన యచ్చులుగల - స్త్రీపశుజడవాచకములైనశబ్దములు రెండవతరగతిలోఁ జేరినవి. వీటికి ద్వితీయదేశ్యము లని పేరు. పురుషవాచకములుగాని స్త్రీపశుజడవాచకములుగాని మైన చెప్పఁబడ్డ రెండుతరగతులలోఁ జేరనిశబ్దములు మూఁడవతర గతిలోఁ జేరినవి. వీటికి తృతీయదేశ్యము లని పేరు

ఁడువర్ణము కొనయందుఁగల ప్రథమదేశ్యములు

110. ఈతరగతిలోఁ జేరినశబ్దముల ఏ - తటము - ప్రథమైకవచనాంతముకొన నున్న - ఁడు - వర్ణము పోయి -

ని - వర్ణము వచ్చుటచేత నిప్పన్నమవుచున్నది. ఉదా. ప్రథమైకవచనాంతము - మగఁడు ఏ -తటము మగని. ప్రథమైకవచనాంతము తమ్ముఁడు ఏతటము - తమ్ముని. అయితే - తమ్ముఁడు అల్లుఁడు - అనుశబ్దములు తప్ప ప్రథమైకవచనాంతమునందు ఉఁడు వర్ణముకొనయందు గలశబ్దముల ఏ-తటమునకు నివర్ణము వికల్పముగా లోపించును. ఉ. ప్ర - ఏ । బల్లిదుఁడు ఏ - తటము బల్లిదుని - బల్లిదు.

111. ప్రథమైకవచనాంతముకొన నున్న - ఁడు వర్ణము పోయి - లు వర్ణము వచ్చుటచేత ప్రథమాబహువచనాంతము నిప్పన్నమవుచున్నది. ప్ర - ఏ మగఁడు. ప్ర - బ మగలు. ప్ర - ఏ తమ్ముఁడు. ప్ర - బ తమ్ములు.

112. ఈతరగతిలోఁ జేరినశబ్దములయొక్క యితర విభక్తులు పైనఁజెప్పఁబడ్డ సూత్రములప్రకారముగా నిప్పన్నము లవుచున్నవి. ఈతరగతిలోఁ జేరినశబ్దము - ఒకటి యిక్కడ రూపనిష్పత్తిచేసి చూపింపఁబడుచున్నది.

ఏకవచనము

ప్రథమావిభక్తి	...	తమ్ముఁడు
సంబోధన,	...	తమ్ముఁడా
ద్వితీయావిభక్తి	...	తమ్ముని
తటవిభక్తి	...	తమ్ముని-చేత-తో-ఇత్యాది.

బహువచనము

ప్రథమావిభక్తి	..	తమ్ములు
సంబోధన	...	తమ్ములారా
ద్వితీయావిభక్తి	...	తమ్ములను
తటవిభక్తి	..	తమ్ముల-చేత-తో-ఇత్యాది.

113. ఉఁడువర్ణము కొనయందుఁ గలిగిన సమస్తశబ్దముల షష్ఠ్యేకవచనమునకు - నికి - నకు - రెండును వచ్చును. తమ్మునికి - తమ్మునకు బల్లిదునికి - బల్లిదునకు.

114. గ్రామ్యభాషయందు - ఈ తరగతిలోఁ జేరినశబ్దముల యేకవచనమునందు - నివర్ణమునకు - డివర్ణము వచ్చును. ద్వితీయయందుమాత్రము - నివర్ణమునకు - ణ్ణివర్ణమువచ్చును. ప్ర-ఏ- తమ్ముఁడు ఏ-తటము తమ్ముడి ద్వి - తటము ద్వి-ఏ- తమ్ముణ్ణి.

115. ఈ తరగతిలోఁజేరిన శబ్దములకు ప్రథమా బహువచనాంతమున్ను - బ - తటమున్ను - క్రమముగా ప్రథమైకవచనాంతముకొన నున్న - ఁడు వర్ణముపోయి - ండ్రు - ండ్ర- అను వర్ణములు వచ్చుటచేత నిష్పన్నము లవుచున్నవి. మఱికొన్నిటికి ఈ క్రిందవ్రాసిన ప్రకారముగా నుండును. ఉ. గండఁడు - అనుశబ్దమునకు ప్ర - బ - గండండ్రు. బ-తటము. గండండ్ర. ఒక్కఁడు అను శబ్దమునకు ప్ర-బ ఒక్కండ్రు బ-తటము ఒక్కండ్ర. అల్లుఁడు - అనుశబ్దమునకు ప్ర - బ

అల్లుండ్రు. బ-తటము. అల్లుండ్లు. కొమారుఁడు - అనుశబ్దము నకు - ప్ర-బ కొమరాళ్లు బ - తటము కొమాళ్లు. ఈ ప్రకారముగా ప్రయోగము చూచి తెలుసుకోవలసినది.

అము-ఎము-ఆము-ఆంతము నందుఁగల ద్వితీయదేశ్యములు

116. ద్వితీయదేశ్యముల ఏ - తటము - ప్రథమైకవచనాంతమువలెనే యుండును. ప్ర - ఏ గుట్టము. ఏ - తటము । గుట్టము.

117. ప్రథమైకవచనాంతమునకు - లువర్ణమును చేర్చుట చేత ప్రథమాబహువచనాంతము నిష్పన్నమవుచున్నది. కొన్నిచోట్ల వికల్పముగా - మువర్ణము లోపించును. అప్పుడు ధానికి పూర్వమునం దున్న హ్రస్వమునకు - దీర్ఘము వచ్చును. ప్ర-ఏ గుట్టము. ప్ర-బ గుట్టములు - గుట్టాలు.

118. ఇతరములైన విభక్తులు - ఇదివరకుఁ జెప్పియున్న సూత్రములచేతను నిష్పన్నము లవుచున్నవి. ఈతరగతిలోఁ జేరిన శబ్దము ఒకటి యిక్కడ రూపనిష్పత్తిచేసి చూపించఁబడుచున్నది.

ఏకవచనము

ప్రథమావిభక్తి	...	గుట్టము
సంబోధన	...	గుట్టమా
ద్వితీయావిభక్తి	...	గుట్టమును
తట విభక్తి	...	గుట్టము-చేత-తో-ఇత్యాది.

బహువచనము

ప్రథమావిభక్తి ... గుట్టములు - గుట్టాలు
సంబోధన ... గుట్టములారా-గుట్టాలారా
ద్వితీయావిభక్తి ... గుట్టములను - గుట్టాలను
తటవిభక్తి .. గుట్టముల-చేత-తో
గుట్టాల-చేత-తో - ఇత్యాది.

119. ఈ తరగతిలోఁజేరిన సమస్తశబ్దములకు షష్ఠ్యేక వచనమునందు కివర్ణమున్ను మువర్ణమునకు లోపమున్ను దానికి పూర్వమునందున్న హ్రస్వమునకు దీర్ఘమున్ను వికల్పముగా వచ్చును. గుట్టమునకు గుట్టానికి.

120. న-అనేవిభక్తి వచ్చునప్పుడు - మువర్ణలోపమున్ను పూర్వదీర్ఘమున్ను వికల్పముగా వచ్చును. కాగిదమున - కాగితాన.

121. ఈ తరగతిలోఁజేరిన శబ్దములతుద నున్న మువర్ణమునకు గ్రంథములయందు వికల్పముగా - మ్ము - ంబు - అను వర్ణములు ఆదేశముగా వచ్చును. గుట్టమ్ము-గుట్టిమ్ము-గుట్టింబు. గుట్టములు - గుట్టిమ్ములు - గుట్టింబులు. ఆము అంతమునందుఁ గల శబ్దములకు - ఈకార్యము రాదు. పెండ్లాము.

122. గ్రామ్యభాషయందు - ఏకవచనమునందు - మువర్ణమునకు బిందువువచ్చును. ద్వితీయైకవచనమునందు - మువర్ణము లోపించి ద్వితీయ క్తి - నివర్ణమున్ను పూర్వదీర్ఘమున్ను వచ్చును. గుట్టం - గుట్టంచేత - గుట్టాన్ని.

123. రెండక్షరములకు మించిన - అము-ఎము - ఆము-అంతమునందుఁగల ఈక్రింద వ్రాయఁబడ్డ శబ్దములకు ఈతర గతిలోఁజేరిన కడమశబ్దములతోఁగూడా గుట్టము అనేశబ్దము వలెనే రూపనిష్పత్తి చేయఁబడుచున్నది.

అందము	తొండము	ఏతాము	గొల్లెము
అందలము	నేరము	గోతాము	పెక్కెము
కాపురము	బలపము	పెండ్లాము	పందెము
గడ్డము	బీగము	లాతాము	పల్లెము
జగడము	బెల్లము	కళ్లెము	బత్తెము
తగరము	సున్నము	కొండెము	ముత్తెము

తృతీయచేశ్యములు

124. పురుషవాచకములయినా - స్త్రీపశు జడవాచకములయినా లోగడఁ జెప్పిన రెండుతరగతులలోఁ జేరని శబ్దములన్నియు నీ తరగతిలోఁ జేరుచున్నవి.

125. ఈతరగతిలోఁ జేరినశబ్దముల ఏ - తటము ప్రథమైకవచనాంతమువలెనే యుండును. ప్ర-ఏ బిడ్డ. ఏ-తటము బిడ్డ. ప్ర-ఏ కత్తి. ఏ-తటము కత్తి.

126. ఈతరగతిలోఁజేరిన సమస్తశబ్దములకును - ప్రథమైకవచనాంతముమీఁద-లు వర్ణము చేర్చుడముచేతను ప్రథమాబహువచనాంతము నిష్పన్నమవుచున్నది. ఇకారాంతములకైతేను కొన నున్న ఇకారమునకు ఉకారము వచ్చును. ప్ర - ఏ దొర. ప్ర-బ దొరలు. ప్ర-ఏ కత్తి. ప్ర-బ కత్తులు.

127. ఈతరగతిలోఁ జేరినశబ్దము ఒకటి యిక్కడ రూపనిష్పత్తి చేయంబడి చూపించఁబడుచున్నది.

ఏకవచనము	బహువచనము
ప్రథమావిభక్తి దొర	ప్రథమావిభక్తి దొరలు
సంబోధన దొరా	సంబోధన దొరలారా
ద్వితీయావిభక్తి దొరను	ద్వితీయావిభక్తి దొరలను
తటవిభక్తి దొర-చేత-తో-ఇత్యాది.	తటవిభక్తి దొరల-చేత-తో ఇత్యాది.

128. ఈతరగతిలోఁ జేరిన కొన్నిశబ్దములు ఈక్రింద వ్రాయఁబడుచున్నవి.

తల	పని	పాము	గిన్నె
నెల	బావి	ఉడుము	దొన్నె
వెల	మోవి	ఉఱుము	వెన్నె
కొండ	పల్లకి	మెఱుము	ఈఁటె
కొరడా	జెట్టి	సొమ్ము	పెట్టె

ఈ శబ్దములును ఈతరగతిలోఁజేరిన సమస్తశబ్దములును దొర అనేశబ్దమువలెనే నిష్పత్తి చేయఁబడుచున్నవి.

బహువచనమునందు క్రమము లేనిశబ్దములు

129. మూఁడువర్ణములుగల ఇకారాంతశబ్దములకు బహువచనమునందు నడిమివర్ణముమీఁద నున్న ఇకారమునకు ఉకారముపచ్చును. కలిమి కలుములు బలిమి బలుములు. చెలిమి - చెలుములు - ములికి - ములుకులు - కొలికి-కొలుకులు.

130. టి-టు-ట్టి-ట్టు-డ్డి-డ్డు-అనువర్ణములు అంతమునందుఁగల శబ్దములకు-లు-వర్ణము పరమైనప్పుడు-ఆవర్ణముల-ఇకార-ఉకారములకు వికల్పముగా లోపము వచ్చును. సంయుక్తములైన-టకార డకారములలో నొకటి లోపించును. కోమటి - కోమటులు - కోమట్లు. వేటు - వేటులు - వేట్లు. పుట్టి - పుట్టులు - పుట్లు. చెట్టు - చెట్టులు - చెట్లు. బుడ్డి - బుడ్డులు - బుడ్లు. ఒడ్డు - ఒడ్డులు - ఒడ్లు.

131. ఉ-డు-అనువర్ణములు అంతమునందుఁగల శబ్దములకు-లువర్ణము పరమైనప్పుడు-ఆవర్ణముల-ఇకార-ఉకారములకు లోపము వికల్పముగా వచ్చును. అప్పుడు డకారమునకు ళకారము వచ్చును. పొడి-పొడులు-పొళ్లు. తొడు-తొడులు-తొళ్లు డి-డు వర్ణములకు పూర్వముగా బిందువు ఉంటే డకారమునకు ళకారము వికల్పముగా వచ్చును. ఉ-డు-వర్ణములకు పూర్వమునందున్న అరసున్న నిండుసున్న యవును. బండి - బండులు - బండ్లు. గుండు - గుండులు - గుండ్లు - గుండ్లు. కాఁడి - కాఁడులు - కాండ్లు - కాండ్లు.

132 లి-లు-అనువర్ణములు కొనయందుఁగల శబ్దములకు-లు వర్ణము పరమైనప్పుడు ఆవర్ణముల ఇకార - ఉకారములకు లోపమున్న లకారమునకు ళకారమున్న వికల్పముగా వచ్చును. మొసలి - మొసళ్లు - మొసలులు. చాలు - చాళ్లు

చాలులు ఈకార్యము రెండులఘువులు గలశబ్దములకు రాదు. పులి - పులులు. ద్విత్వముగలచోటనున్న రాదు. పిల్లి - పిల్లులు.

133. పెండిలిశబ్దమునకు ప్రథమాబహువచనమునందు పెండిండ్లు - పెండింళ్లు - పెండిండులు అని మూడు రూపములు గలవు. పెండ్లి శబ్దమునకు - పెండ్లిండ్లు - పెండ్లింళ్లు అనిన్నీ పెల్లిశబ్దమునకు - పెల్లిండ్లు - పెల్లింళ్లు - అనిన్నీ రెండేసి రూపములు.

134. నుకారాంతములైన కొన్నిశబ్దములకు లువర్ణము పరమైనప్పుడు - నువర్ణమునకు ఱువర్ణము వచ్చును. కొలను - కొలఱులు - కొలనులు. ఇక్కడ అరసున్న హ్రస్వముకంటే పరమైనది గనుక నిండుసున్న అయినది కొన్నిశబ్దముల నువర్ణమునకు - ఱువర్ణము వచ్చును. గోను - గోఱులు - రేను - రేఱులు. కొన్నిశబ్దముల నువర్ణమునకు లోపము వచ్చును. చేను - చేలు - వేను - వేలు. కొన్నిశబ్దముల - నువర్ణము నువర్ణముగానే యుండును. మేను - మేనులు. కౌను-కౌనులు.

135. రేయిశబ్దమునకు ప్రథమాబహువచనమునందు - రేలు అని రూపము ఆవుశబ్దమునకు ఆవులు - ఆలు అని రెండురూపములు.

ఔపవిభక్తికశబ్దములు

(అనఱగా టింట్యాదివర్ణములు వచ్చుశబ్దములు.)

136. తెలుఁగుభాషయందు కొన్నిశబ్దములతుద నున్న వర్ణమునకుఏ-తటమునందు-టి-ంటి-అనునవి మొదలుగాఁగలవర్ణ

ములు వచ్చును. ప్రథమాబహువచనమునందు రూపమునిండా భేదముగా నుండును. దాని కొకసూత్రము చేయను వల్లకాదు గనుక - అందులో ననేకశబ్దములు-దానిదాని ప్రథమైకవచనాంత రూపంబును, ఏ - తటరూపంబును, ప్రథమాబహువచనాంత రూపంబును దెలియునట్లుగా - ఈక్రింద వ్రాయఁబడుచున్నవి. ఈమూఁడు రూపములును దెలిసినమీఁదట పూర్వము చెప్పిన సాధారణసూత్రములచేత కడమవిభక్తులన్నియుం దెలుసుకోవచ్చును. ఈ టింట్యాదులకు-ఉపవిభక్తు లనే పేరు కద్దు గనుక-ఈశబ్దములు ఔపవిభక్తికశబ్దము లని చెప్పఁబడుచున్నవి.

137. ఈక్రింద వ్రాయఁబడ్డశబ్దముల ప్రథమైకవచనాంతము తుద నున్నవర్ణమునకు - ఏతటమునందు టివర్ణము వచ్చును. కొన్నిచోట్ల ఆ టివర్ణమునకు దాపల నున్నగూడా వచ్చును.

ప్రథమైకవచనాంతము	ఏ-తటము	ప్రథమాబహువచనాంతము
ఎసరు	ఎసటి	ఎసరులు - ఎసళ్లు
కుదురు	కుదుటి	కుదురులు - కుదుళ్లు
నుదురు	నుదుటి	నుదురులు - నుదుళ్లు
నోరు	నోటి	నోరులు - నోళ్లు
పడమఱ	పడమటి	పడమఱలు
ఏఱు	ఏటి	ఏఱులు - ఏళ్లు
బైలు	బైటి	బైలులు - బైళ్లు
అంగిలి	అంగిటి	అంగిలులు - అంగిళ్లు
అంబలి	అంబటి	అంబలులు - అంబళ్లు

కొండిలి	కొండిటి	కొండిలులు - కొండిళ్లు
గుప్పిలి	గుప్పిటి	గుప్పిలులు - గుప్పిళ్లు
చెక్కిలి	చెక్కిటి	చెక్కిలులు - చెక్కిళ్లు
దోయిలి	దోయిటి	దోయిలులు - దోయిళ్లు
దోసిలి	దోసిటి	దోసిలులు - దోసిళ్లు
నాగలి	నాగటి	నాగలులు-నాగళ్లు-నాగండ్లు.
పిడికిలి	పిడికిటి	పిడికిలులు - పిడికిళ్లు
పుక్కిలి	పుక్కిటి	పుక్కిలులు - పుక్కిళ్లు
పుడిసిలి	పుడిసిటి	పుడిసిలులు - పుడిసిళ్లు
పొక్కిలి	పొక్కిటి	పొక్కిళ్లు - పొక్కింట్లు
పొక్కిలి	పొక్కిటి	పొక్కిళ్లు
ముంగిలి	ముంగిటి	ముంగిలులు - ముంగిళ్లు
రోకలి	రోకటి	రోకలులు-రోకండ్లు-రోకళ్లు.
లోగిలి	లోగిటి	లోగిళ్లు - లోగిండ్లు
వాకిలి	వాకిటి	వాకిళ్లు - వాకిండ్లు
సందిలి	సందిటి	సందిలులు - సందిళ్లు
గాడి	గాటి	గాడులు - గాళ్లు
కాడు	కాటి	కాళ్లు
కూడు	కూటి	కూడులు - కూళ్లు
కూరాడు	కూరాటి	కూరాడులు - కూరాళ్లు
కోడు	కోటి	కోడులు - కోళ్లు
గూడు	గూటి	గూడులు - గూళ్లు

చవుడు	చవుటి	చవుళ్లు
తాడు	తాటి	తాడులు - తాళ్లు
త్రాడు	త్రాటి	త్రాడులు - త్రాళ్లు
నాడు	నాటి	నాళ్లు
పాడు	పాటి	పాడులు - పాళ్లు

ప్రథమైకవచనాంతము-	ఏ-కటము	ప్రథమాబహువచనాంతము
పెరడు	పెరటి	పెరడులు - పెరళ్లు
బీడు	బీటి	బీడులు - బీళ్లు
వీడు	వీటి	వీడులు - వీళ్లు

138. ఈ క్రిందప్రాసినశబ్దములలో అనేకశబ్దములకు ఏ-తటము ప్రథమైకవచనాంతమువలెనైనా యుండును, ప్రథమైకవచనాంతముకొన నున్నవర్ణము పోయి - టి వర్ణము రావడముచేతనైనా నిప్పన్న మవును. కొన్నిశబ్దముల ఏ తటము ఒకక్రమము లేకుండా నిప్పన్న మవును.

ప్రథమైకవచనము-	ఏ-కటము	ప్రథమాబహువచనాంతము
కడురు	కడురు-కడుటి	కడురులు - కడుళ్లు
గోరు	గోరు-గోటి	గోరులు-గోళ్లు
నీరు	నీరు-నీటి	నీళ్లు
నెత్తురు	నెత్తురు-నెత్తుటి	నెత్తురులు
పన్నీరు	పన్నీరు పన్నీటి	
మున్నీరు	మున్నీరు-మున్నీటి	మున్నీరులు
ఎదురు	ఎదురు-ఎదుటి	

కుందేలు	కుందేలు-కుందేటి	కుందేలులు-కుందేళ్లు
నొసలు	నొసలు-నొసటి	నొసలులు-నొసళ్లు
మొదలు	మొదలు-మొదటి	మొదలులు-మొదళ్లు
తాఁబేలు	తాఁబేలు-తాఁబేటి	తాఁబెలులు-తాఁబేళ్లు
రోలు	రోలు-రోటి	రోలులు-రోళ్లు
ఆఁకలి	ఆఁకలి-ఆఁకటి	ఆఁకళ్లు-ఆఁకండ్లు
ఎంగిలి	ఎంగిలి-ఎంగిటి	ఎంగిళ్లు-ఎంగిండ్లు
కొడవలి	కొడవలి-కొడవటి	కొడవళ్లు-కొడవండ్లు
గుద్దలి	గుద్దలి-గుద్దటి	గుద్దలులు-గుద్దండ్లు
గొడ్డలి	గొడ్డలి-గొడ్డటి	గొడ్డలులు-గొడ్డండ్లు
పందిలి	పందిలి-పందిటి	పందిలులు-పందిళ్లు
పొంగలి	పొంగలి-పొంగటి	పొంగలులు-పొంగళ్లు
బాణలి	బాణలి-బాణటి	బాణండ్లు
చోటు	చోటు-చోటి	చోటులు-చోట్లు
కావడి	కావడి-కావటి	కావడులు-కావళ్లు
బోడు	బోడు-బోటి	బోడులు-బోళ్లు
తవుడు	తవుడు-తవుటి	
పండు	పండు-పంటి	పండులు-పండ్లు-పండ్లు
పుండు	పుండు-పుంటి	పుండులు-పుండ్లు-పుండ్లు
ఒళ్లు	ఒళ్లు-ఒంటి	ఒళ్లులు
ఊరు	ఊరు-ఊరి	ఊరులు-ఊళ్లు
నూలు	నూలు-నూలి	

గూను	గూను-గూని	
చేను	చేను-చేని	చేలు
మ్రాను	మ్రాను-మ్రాని	మ్రాఁకులు
మేను	మేను-మేని	మేనులు

పురుడు - (జాతాశౌచము) పురిటి పురుడులు - పురుళ్లు

పేరు - (నామము) పేరు పేరిఁటి పేరులు - పేళ్లు

పాలు - (భాగము) పాలి - పాలిఁటి పాలులు - పాళ్లు

139. ఈక్రింద వ్రాసినశబ్దముల ఏతటము ప్రథమైకవచనాంతముఁగొన నున్న వర్ణమునకు - టి వర్ణము వచ్చుటచేత నిప్పన్న మవుచున్నది.

ప్రథమైకవచనము మీఁకటము		ప్రథమాబహువచనము
ఇల్లు	ఇంటి	ఇల్లులు-ఇండులు-ఇండ్లు-ఇండ్లు
పల్లు	పంటి	పల్లులు-పండులు-పండ్లు-పండ్లు
ముల్లు	ముంటి	ముల్లులు-ముండులు-ముండ్లు-ముండ్లు
